Published by Telangana
TS-25-0034017
# సత్యమేవ జయతే
తెలుగు దినపత్రిక
- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్
సంపుటి : 01 సంచిక : 156 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ శనివారం 14-06-2025 పేజీలు :12 వెల :2/-

విలేఖర్లు కావలెను
ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లో
జిల్లాలు,నియెజకవర్గాలు
మండలాల వారీగా
" సత్యమేవ జయతే "
తెలుగు దినపత్రికకు
రిపోర్టర్లు కావలెను
ఆసక్తి ఉన్నవారు ఈ నెంబర్ కి సంప్రదించగలరు
J.BHASKER
Managing Director
PH ; 9398191920
P.AARYA NAYAK
Joint MBNR District Bureau
PH ; 9281116767
SHADNAGAR

- పిల్లలకు భాషాపరిజ్ఞానంతోపాటు నైపుణ్యాలు నేర్పించాలి
- అన్ని పాఠశాల్లో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండాలి
- ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభం
- ప్రతి లే అవుట్‌లో పాఠశాలకు స్థలం కేటాయించాలి
- దేస్కాలర్స్‌కూ గురుకుల సదుపాయాలు కల్పించే అంశంపై అధ్యయనం చేయాలి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

## ప్రతి విద్యార్థికీ
# నాణ్యమైన విద్య

### విద్యాశాఖ సమీక్షాసమావేశంలో
### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యం అని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందాలని౫౦% ఇందుకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శి క్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్య యమైనా వెనుకాడేది లేదని సిఎం స్పష్టం చేశా రు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలు ఉన్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. పాఠశాలలు పు నః ప్రారంభమైన నేపథ్యంలో ఐసిసిసిలో విద్యాశాఖ అధికారులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో బోధన ప్రమాణాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను అధికారులకు సూచించారు.

2



# లై డిటెక్టర్ టెస్ట్ కు సిఎం సిద్ధమా?

- ఓటుకు నోటు కేసులో ఎసిబి విచారణను ఎదుర్కొంటున్న సిఎంలై డిటెక్టర్ పరీక్షకు రావాలి ఫార్ములాఈ కేసులో నేను
- అందుకు సిద్ధం న్యాయమూర్తి సమక్షంలో పరీక్ష పెడదాం
- దోషులెవరో, నిర్దోషులెవరో ప్రజలే తేలుస్తారు బిఆర్ఎస్ వర్కింగ్
- ప్రెసిడెంట్ కెటిఆర్ సవాల్

# అండగా నిలిచిన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్






-అండగా నిలిచిన డాక్టర్.ఆర్ ఎస్ పి
- విద్యార్థి అక్షిత కు వెంటనే స్పందించి అండగా నిలిచిన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,
- మాజీ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కార్యదర్శి
- మాజీ తెలంగాణ అదనపు డీజీపీ

సత్యమేవ జయతే –హైదరాబాద్ అయితే సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం సి.కోనాపూర్ గ్రామానికి చెందినటువంటి విద్యార్థిని అక్షిత కు ఇంటర్నెట్ నిర్వాహకుని తప్పిదం వల్ల జరిగినటువంటి సీట్ అలాట్మెంట్ ఇంటర్మీడియట్లో గురుకులాలలో అనగా సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో లేడీస్ హాస్టల్ లో రావాల్సిన సీటు బాయ్స్ హాస్టల్ లో వచ్చిన విషయం అందరికీ తెలిసిందే. కానీ ఏం చేయాలో అర్థం కాక విద్యార్థిని తల్లిదండ్రులు సతమతమవుతున్న సమయంలో విద్యార్థినికి తెలుగు దినపత్రికలు సత్యమేవ జయతే మరియు ఆంధ్రజ్యోతి సాక్షి , పత్రికలు, మరియు కే న్యూస్ మీడియా ఛానల్, ఆ విద్యార్థిని జరిగినటువంటి అన్యాయాన్ని పత్రికలలో ప్రచురించిన తరుణంలో ఈ సమాచారం తెలుసుకున్న టువంటి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ,మాజీ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కార్యదర్శి ,మాజీ తెలంగాణ అదనపు డీజీపీ ఆమెకు ఏం కాదమ్మా నేనున్నాను అంటూ అండగా నిలిచి సత్యమేవ జయతే తెలుగు దినపత్రిక యంత్రాంగం ద్వారా విద్యార్థిని విద్యార్థి కుటుంబ సభ్యులను హైదరాబాద్ పిలిపించుకొని, టీజీఎస్ డబ్ల్యూ ఆర్ ఐ ఎస్ మాసబ్ ట్యాంక్ సెక్రటేరియట్ , అనగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల సెక్రటేరియట్ నందు ఒక లెటర్ రాయించి ఆ లెటర్ ని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల జాయింట్ సెక్రెటరీ – బి సక్రునాయక్ గారికి ఆ లెటర్ ను ఇప్పించి ఆ తర్వాత తన కార్యాలయానికి పిలిపించుకుని విద్యార్థిని అక్షిత కు టెన్త్ లో 544 మార్కులు వచ్చినందుకు గాను ఆమెకు బొకే ద్వారా కంగ్రాజులేషన్ తెలియజేస్తూ విద్యార్థిని కుటుంబ సభ్యులతో మాట్లాడి ఇబ్బంది ఏం పడకండి అమ్మ నేనున్నాను అంటూ మరోసారి ఫోన్ ద్వారా



తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకులాల జాయింట్ సెక్రెటరీ బి సక్రు నాయక్ గారికి సమాచారం అందించి విద్యార్థినికి ఎలాంటి ఇబ్బందులు కాకూడదని చెప్పి మరోసారి విద్యార్థినికి కే.అక్షిత కు భరోసానిచ్చి ఎలాంటి సమయంలోనైనా తోడుంటానని కూడా భరోసానందించారు.



అదేవిధంగా పై చదువులలో ఇంకా బాగా చదువుకోవాలని విద్యార్థి అక్షిత కు సూచించారు. ఇలాంటి సహకారం అందించిన తెలుగు దినపత్రికలు అయినటువంటి సత్యమేవ జయతే, ఆంధ్రజ్యోతి , సాక్షి, కే న్యూస్, లకు విద్యార్థిని తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రతి విద్యార్థికీ నాణ్యమైన విద్య

విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణాల పెంపునకు వీలుగా విద్యా వ్యవస్థను మార్పు చేయాలని సిఎం సూచించారు. హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్తులో వారు తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుందని సిఎం అభిప్రాయపడ్డారు.తెలంగాణలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యాశాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకొని హెచ్ఎండిఎ, మున్సిపల్ లే అవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి న్నారు. ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ..ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియేట్ వరకు ఉన్న వివిధ విద్యా సంస్థలను హేతుబద్దీకరించి ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలని సిఎం అధికారులను ఆదేశించారు. నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారని..

డే స్కాలర్స్‌కు ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలని అధికారులకు సిఎం సూచించారు. పిల్లలకు కుటుంబం, సమాజం ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు కుటుంబం, సమాజం పట్ల వారి బాధ్యతను తెలియజేసేలా కౌన్సెలింగ్ ఇప్పిస్తే వారు మానసికంగా దృఢంగా తయారవడంతో పాటు బాధ్యతాయుతమైన పౌరులుగా రాణిస్తారని అన్నారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, సిఎం కార్యదర్శి మాణిక్ రాజ్, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, కళాశాల విద్య కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి పాల్గొన్నారు.ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సిఎం విద్యాశాఖపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలని తెలిపారు. విద్యార్థులకు (%హ్బఎవత్ం%) భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణ్యాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. లేఅవుట్లలో ప్రజల అవసరాల కోసం కోటాయించిన స్థలాల్లో బడులు నిర్మించాలని ఆదేశించారు. గురుకులాల తరహాలో సౌకర్యాల కల్పనపై అధ్యయనం చేయాలని సూచించారు. డేస్కాలర్లకూ భోజనం, యూనిఫామ్, పుస్తకాల సరఫరాపై అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. పిల్లలకు కుటుంబం, సమాజంపై బాధ్యత తెలిసేలా కౌన్సిలింగ్ ఇప్పించాలని స్పష్టం చేశారు.

# ఛార్జీల పోరులో భద్రతపై రాజీ

కాస్త చౌకగా లభిస్తాయి. ఎవరు తరచు డిస్కౌంట్‌లు ఇ స్తారు అని చూసి ఆయా సంస్థలను ఇష్టపడే వా రు ఉన్నారు. ఇంతవరకూ బాగానే ఉన్నా, ఒక పాయింట్ కంటే ఎక్కువ డిస్కౌంట్ ఇచ్చే విమా న సంస్థలు వారి భద్రతపై రాజీ పడుతుందని వా రికి తెలుసా ? బహుశా తెలిసి ఉండకపోవచ్చు. విమానయాన నిపుణులు డిస్కౌంట్ల టికెట్ల పై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది ప్రయాణీకుల ను ఆకర్షించడానికి విమానయాన సంస్థలు చేస్తు న్న ప్రయత్నం. దీని వల్ల ఇతర అంశాలపై ప్రభా వం ఉంటుందని వారు అంటున్నారు.

విమానం లో ప్రయాణికుల నుంచి విమానాల నిర్వహణ వ రకూ అన్నివిషయాలు నిరంతరం ఈచౌక చార్జీల వల్ల ప్రభావానికి లోనవుతున్నాయి.ప్రయాణికులు చెల్లించే టికెట్ చార్జీ లు వయిబిలిటీ స్థాయి కంటే తక్కువగా ఉంటే, భారీ సిబ్బందికి అయ్యే ఖర్చులు, విస్తృతమైన భద్రతా ఏర్పాట్లు చేసేందుకు అయ్యే ఖర్చులు పెరిగితే వచ్చే నష్టాలను భరించేందుకు ఎవరు ఇష్టపడతారు. కానీ, ఎవరికీ ఆ విషయం ఆలోచించే సమయమే లేదు. విమానాల నిర్వహణ విషయంలో డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) కనీస ప్రొటోకాల్ కచ్చితంగా పాటిస్తోందా.? అదే జరిగి తే, ఎయిర్ ఇండియా కు చెందిన 200 పైగా విమానాల భద్రత ఆడిటింగ్ కు అథారిటీ ఇప్పుడు ఎందుకు ఆదేశించిం ది? గురువారంనాడు అహ్మదాబాద్‌లో జరిగిన అత్యంత దారుణమైన విమా న ప్రమాదం త ర్వాత ఈ అంశం తీవ్ర చర్చనీయాంశం అయిం ది. ప్రమాదంలో మృతుల సంఖ్య 300 వరకూ ఉంటోంది. ఇప్పటికీ లెక్కిస్తున్నారు. ఈ ప్రమా దం దేశాన్ని, మొత్తం ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రయాణికులను దిగ్భ్రమలో ముంచివేసింది. ఇప్పుడు మన విమాన భద్రతను ప్రభావితం చేసే ప్రతి అంశాన్ని పరిశీలిద్దాం. చార్జీల విషయంలో పోటా పోటీ విమానయాన సంస్థలు ఖర్చులను తగ్గించుకోవడానికి ప్రోత్సహించవచ్చు.

అయితే భద్రతా చర్యలతో సహా విమానాల భద్రత విషయంలో సంస్థలు రాజీ పడేందుకు దారితీస్తుందని చెప్పేందుకు ఖచ్చితంగా ఎలాంటి ఆధారాలు లేవు. అయితే, ఆ అవకాశం ఉంది. ఆ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.అలాంటివి ఏమీ లేకుండా కచ్చితంగా మా విమానాల మెయింటెనెన్స్ చాలా కచ్చితంగా ఉంటుందని చెప్పడానికి వీలు లేదు. విమానాల నిర్వహణలో నిర్దిష్ట నాణ్యత ప్రమాణాలు ఆయా విమానయాన సంస్థను బట్టి, నిర్వహణ సంస్థను బట్టి , విమానం మోడల్ బట్టి, ఒక్కో విధంగా ఉంటుంది. అయితే విమాన నిర్వహణ సాధారణంగా చాలా ఖర్చుతో కూడిన విషయం. క్లిష్టమైన ప్రక్రియ. భద్రతతో పాటు రాజీ లేకుండా అన్ని అంశాల విషయంలో దృష్టి పెట్టాల్సి ఉంటుంది. విమాన నిర్వహణ విషయంలో అమెరికాలోని ఎఫ్ఏఏ, లేదా యూరప్ లోని ఇఏఎస్ ఏ వంటి విమానయాన సంస్థల అధికారులు కఠినంగా వ్యవహరిస్తారు. అన్ని కంట్రోల్ చేస్తారు. కచ్చితంగా ప్రమాణాలను పాటించబడుతున్నాయని నిర్ధారిస్తారు. ప్రభావ వంతమైన నిర్వహణ లో క్రమం తప్పకుండా తనిఖీలు చేస్తారు. ప్రతి అంశాన్ని క్షణ్ణంగా తనిఖీ చేస్తారు. సమస్యలు తలెత్తకముందే దానిని నిరోధానికి చర్యలు తీసుకుంటారు. సకాలంలో మరమ్మతులు చేస్తారు.

ఎయిర్ క్రాఫ్ట్ నిర్వహణ నిపుణులైన ఇంజనీర్లు (ఎఎంఇలు) తమ ఉద్యోగాలను సమర్థవంతంగా నిర్వహించడానికి విస్తృతమైన శిక్షణ, సర్టిఫికేషన్ అవసరం. సాంకేతిక రంగంలో పురోగతి- విమాన నిర్వహణ సామర్థ్యం, విశ్వసనీయత మెరుగు పరచేందుకు , ప్రివెంటివ్ మెయింటెనెన్స్ , డేటా ఎనలిస్టిక్ వంటి కొత్త సాంకేతిక విజ్ఞానాన్ని అమలు చేస్తున్నారు. ఆర్థిక పరిణనలు- విమాన నిర్వహణ ఖర్చు, డౌన్ టైమ్ తో సహా కచ్చితంగా, గణనీయంగా ఉంటుంది. ఇది విమానయాన సంస్థ ఖర్చును విశ్వసనీయతతో బ్యాలెన్స్ చేసే విధంగాఒత్తిడి తెచ్చే లా ఉంటుంది. మొత్తం మీద ప్రపంచవ్యాప్తంగా విమానయాన పరిశ్రమ నిరంతరం అభివృద్ధి చెందుతోంది. నిపుణులైన సమర్థులైన ఏఎంఇ లకు డిమాండ్ పెరుగుతోంది. విమానాల భద్రత, సామర్థ్యం మెరుగు పరచడంపై దృష్టి మరింత పెరుగుతోంది. డౌన్ టైమ్ , సంక్లిష్టమైన అంశాలు, పెద్ద డేటాసెట్ ల నిర్వహణ వంటి అంశాల్లో కొన్ని చిన్నచిన్న సవాళ్లు మిగిలినా, విమానయాన సంస్థలు నిర్వాహక ప్రొవైడర్లు విమానాల మెయింటెనెన్స్ మెరుగు పరచేందుకు కొత్త సాంకేతిక అంశాల పైనా, మెరుగైన పద్ధతులలో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమవుతున్నారు.


# లై డిటెక్టర్ టెస్ట్ కు సిఎం సిద్ధమా?

హైదరాబాద్ : తన పరిపాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందు కు, పరిపాలన చేతకాని సిఎం రేవంత్‌రెడ్డి నో టీసుల పేరుతో నాటకాలు ఆడుతున్నాడని బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. అబద్ధాలతో అధికారంలోకి వచ్చి, ప్రభుత్వాన్ని నడపడం చేతకాని జోకర్ ముఖ్యమం త్రి ప్రజల దృష్టి మరల్చేందుకు పూటకో వేషం వేస్తున్నారంటూ ఘాటు విమర్శలు చేశారు. రోజుకో కుట్ర చేస్తున్నారనీ, కానీ ఈ చిల్లర చే ష్టలు,పనికిరాని డ్రామాలతో ప్రతినిత్యం తెలంగాణ ప్రజల గొంతుకై పోరాడుతున్న తమను అడ్డుకోలేరని ఈ సిఎం, ఈ వైఫల్యాల కాం గ్రెస్ సర్కారు గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. ఫార్ములా ఈ రేసు నిర్వహణ కోసం గ త బిఆర్ఎస్ ప్రభుత్వం హెచ్ఎండిఎ అధికారి క బ్యాంకు ఖాతా నుంచి పారదర్శకంగా, సా ధికారికంగా పంపిన 44 కోట్ల రూపాయలు ఇప్పటికీ ఫార్ములా ఈ సంస్థ అకౌంట్‌లోనే ఉన్నా, వాటిని వెనక్కి రప్పించడం చేతకాని ముఖ్యమంత్రి మరోసారి ఎసిబి నోటీసులు తనకు శుక్రవారం పంపించాడని కెటిఆర్ వెల్లడించారు. హైదరాబాద్ నగరానికి తెలంగాణకు ఎంతగానో పేరు తీసుకువచ్చిన ఫార్ములా ఈ రేసును అర్ధాంతరంగా రాజకీయ దురుద్దేశంతో రద్దు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఫార్ములా ఈ సంస్థ వద్ద ఉన్న 44 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెనక్కి తీసుకువచ్చే ప్రయత్నం ఉద్దేశాపూర్వకంగా పక్కనపెట్టి, నోటీసుల పేరుతో ఈ అంశాన్ని రాజకీయంగా వాడుకునేందుకు కుట్ర చేశారన్నారు.తనకు ఎన్నిసార్లు నోటీసులు ఇచ్చిన, విచారణ పేరుతో సాగదీసినా ఫార్ములా ఈ అంశం సంపూర్ణ పారదర్శకంగా జరిగిందని, ఈ విషయం అందరికీ తెలుసు అని పేర్కొన్నారు. శుక్రవారం తాజాగా మరోసారి ఇదే అంశంలో ఎసిబి తనకు నోటీసు ఇచ్చిందని తెలిపిన కెటిఆర్, చట్టాలను గౌరవించే పౌరుడిగా, తప్పకుండా సోమవారం ఉదయం 10 గంటలకు ఎసిబి విచారణకు హాజరవడంతోపాటు.. విచారణకు అన్నివిధాలుగా సహకరిస్తానని తెలిపారు. పదేళ్ల క్రితం నోటుకు ఓటు కుంభకోణంలో నోట్లకట్టలున్న

నల్లబ్యాగుతో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ రేవంత్ రెడ్డి కేసు కూడా ఇదే ఎసిబి పరిధిలో పెండింగ్‌లో ఉన్న విషయాన్ని కెటిఆర్ గుర్తు చేశారు. ఇద్దరిపై కూడా ఎసిబి కేసులున్న నేపథ్యంలో.. ఇద్దరిలో దోషులెవరో, నిర్దోషులెవరో తేల్చేందుకు జడ్జి సమక్షంలో లైవ్ టెలివిజన్ సాక్షిగా లై డిటెక్టర్ టెస్టును ఎదుర్కొనే దమ్మూ, ధైర్యం ముఖ్యమంత్రికి ఉన్నదా..? అంటూ సవాలు విసిరారు. లై డిటెక్టర్ టెస్టుకు తాను సిద్ధం, రేవంత్ రెడ్డి సిద్ధమా..? అంటూ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల సాక్షిగా కెటిఆర్ ప్రశ్నించారు.

# విమాన ప్రమాదంపై కీలక అప్‌డేట్.. బ్లాక్‌బాక్స్ లభ్యం

అహ్మదాబాద్ విమానం ప్రమాదంపై కీలక అప్‌డేట్ వచ్చింది. ప్రమాదానికి గురైన విమాన బ్లాక్‌బాక్స్ లభ్యమైంది. భవన శిథిలాల నుంచి దీన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఎఎఐబి) అధికారులు వెల్లడించారు. ప్రతి కమర్షియల్ విమానంలో రెండు బాక్స్‌లు ఉంటాయి. ఒకటి ఫ్లైట్ డేటాను రికార్డ్ చేయగా.. మరొకటి కాక్‌పిట్ వాయిస్‌ని రికార్డు చేస్తుంది. విమానానికి ప్రమాదం వాటిల్లినప్పుడు, ఆ అత్యవసర పరిస్థితిని తెలియజేస్తూ.. 'మేడే' అనే సందేశాన్ని సమీప ఎటిసికి పంపుతారు. వీటితో పాటు పైలట్ %-% కో పైలట్ సంభాషణలు డిజిటల్ ఫ్లైట్ డేటా రికార్డర్(డిఎఫ్‌డిఆర్)లో రికార్డవుతాయి. దాన్నే బ్లాక్ బాక్స్ అంటారని ఎఎఐబి అధికారులు వివరించారు.బ్లాక్‌బాక్స్ (%దీశ్రీఖఎఎ దీశీఇ%) లభ్యం కావడంతో దర్యాప్తును మరింత ముమ్మరం చేస్తున్నామని అధికారులు పేర్కొన్నారు. ఈ దర్యాప్తులో రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన 40 మంది సిబ్బంది కూడా పౌరవిమానయాన శాఖ బృందంలో కలిసి పాల్గొంటున్నారని తెలిపారు. కాగా, గురువారం అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమానం ఘోర ప్రమాదానికి (%ఖీశ్రీఅస్త్రష్ట్ర జత్ఖింష్ట్ర%) గురైన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో ఒక ప్రయాణికుడు మినహా విమానంలో ఉన్న అందరూ ప్రాణాలు కోల్పోయారు. ఇప్పుడు విమానం బ్లాక్‌బాక్స్ లభ్యం కావడంతో ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు తెలుసుకునే అవకాశం ఉంది.ఘోర ప్రమాదపు బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానం బ్లాక్‌బాక్స్ లభ్యమైంది. ప్రమాద కారణాలను తెలుసుకునేందుకు ఈ బ్లాక్‌బాక్స్ అత్యంత కీ లకం అవుతుంది. అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బ యలుదేరిన కొద్ది నిమిషాలకే పతనం అయిన ఈ వి మానం బ్లాక్‌బాక్స్ ఇప్పుడు ఇక్కడ తాను ఢీకొన్న భ వనంపై కప్పు నుంచి లభ్యం అయిన విషయాన్ని అధికారులు శుక్రవారం వెల్లడించారు. దీనితో విమాన ప్ర మాదంపై దర్యాప్తు మరింత వేగవంతం అవుతుంది. అనుకోని దుర్ఘటనలు విమానాల్లో సంభవించినప్పుడు లోపల అంతిమక్షణాలలో పరిస్థితిని ఈ బ్లాక్‌బాక్స్ రి కార్డు చేస్తుంది. పేలుళ్ల, పగుళ్ల నుంచి భద్రంగా ఈ పె ట్టె నిర్మితం అయి ఉంటుంది. విమానపు తోక వద్ద ఈ బ్లాక్‌బాక్స్‌ను కనుగొన్నారు. విమాన ప్రమాదాల ద ర్యాప్తు సంస్థ (ఎఎఐబి) బృందం తనిఖీలలో ఈ బ్లాక్‌బాక్స్‌ను రెసిడెన్స్ డాక్టర్ల హాస్టల్ బిల్డింగ్‌పై పడి ఉం డగా గుర్తించారు. దీనితో అధికారులలో టెన్షన్ తగ్గిం ది. ఈ బాక్స్ దొరికిన విషయాన్ని వెంటనే కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వశాఖ అధికారులకు ఎఎఐబి టీం నిర్వాహకులు తెలిపారు. ఈ పరిణామంతో ద ర్యాప్తు వేగిరపర్చేందుకు వీలేర్పడుతుందని ఆ తరువా త మంత్రి రామ్మోహన నాయుడు మీడియాకు తెలిపా రు. ఈ బ్లాక్‌బాక్స్‌ను ఫ్లెయిట్ డేటా రికార్డర్ అని వ్యవహరిస్తారు. ప్రమాదం తరువాత 28 గంటలకు దీనిని కనుగొన్నారు. బ్లాక్‌బాక్స్ రికవరి తరువాత దీనిని క్షు ణ్ణంగా సంబంధిత నిపుణులు తనిఖీ చేస్తారు. ఇం దులో రికార్డు అయిన విషయాలకు అనుగుణంగా



దర్యాప్తు సాగుతుందని అధికారులు తెలిపారు. ఇప్పటికే ప్రమాద స్థలి వద్దకు గుజరాత్ ప్రభుత్వ ఆధీనంలో వివిధ విభాగాలలో పనిచేసే 40 మందికి పైగా ఉద్యోగులు ఇప్పుడు ఇక్కడ సహాయక చర్యలు సాగుతున్న వైమానిక శాఖ సిబ్బందికి తోడుగా వచ్చి నిలిచారు. పలు పనులలో పాల్గొంటున్నారు . ప్లేన్లలో భ ద్రపరిచే ఉండే బ్లాక్‌బాక్స్‌లలో రెండు ముఖ్య భా గాలు ఉంటాయి. ఒకటి ఫ్లేయిట్ డేటా రికార్డర్ ( ఎఫ్‌డిఆర్).రెండోది కాక్‌పిట్‌వాయిస్ రికార్డర్ (సివిఆర్ ). విపత్కర పరిస్థితుల మధ్య పైలట్ ఇతర విమాన సి బ్బంది సంభాషణ, వారు తెలిపిన వివరాలు ఇందులో నిక్షిప్తం అవుతాయి. ఇవి చెక్కుచెదరకుడా ఉంటాయి. ఎఫ్‌డిఆర్‌తో విమానంలో తలెత్తిన తుది క్షణపు సాంకేతిక సమస్యలు, సవరించుకోవడానికి వీల్లేని క్లిష్టతల విషయాలు పొందుపర్చి ఉంటాయి. ఇక ఇద్దరు పైలట్ల తుది మాటలు సివిఆర్‌లో నిక్షిప్తం అవుతాయి.ఇవి ప్రమాద కారణాల విశ్లేషణకు ఉపయోగపడుతాయని అధికారులు తెలిపారు. సాధారణంగా బ్లాక్‌బాక్స్‌ను ప్లేన్ చివరి భాగంలో అమర్చి ఉంచుతారు. విమానం ఎప్పుడూ దాని అబిముఖం వైపు కూలిపోతుంది. బ్లాక్‌బాక్స్ వెనుక వైపు ఉండటం , ఇది దుర్భేధ్యం కావడతో ఇందులో అన్ని విషయాలు పదిలపర్చుకుని ఉంటాయి. అత్యంత వేడిమి అంటే దాదాపు 1,100 సెంటీగ్రేడ్‌ల వేడిని కూడా తట్టుకుని ఇందులో సమాచారం కనీసం గంట వరకూ భద్రంగా ఉంటుంది. బ్లాక్‌బాక్స్ కాకుండా విమానంలో ఉండే డిజిటల్ వీడియో రికార్డర్ (డివిఆర్) కూడా దర్యాప్తునకు సహకరిస్తుంది. విమానంలోని పలు సిసికెమెరాలలో అంతిమ దశలలో నెలకొన్న పరిస్థితి ఈ పరికరంలో భద్రపర్చి ఉండేలా అమరికలు ఉంటాయి. కాక్‌పిట్, క్యాబిన్‌లలోని పరిణామాలను, పరిస్థితులను సరైన రీతిలో అంచనావేసేందుకు ఈ ఏర్పాటు దోహదం చేస్తుంది. దీనితో దర్యాప్తు క్రమంలో సంబంధిత దృశ్య రూప వీడియోలు ద్వారా పలు కీలక విషయాలు, ప్రత్యేకించి విమానంలో విపత్కర పరిస్థితుల్లో ఏమి జరిగింది? ఎందుకు జరిగింది? అనేది తేల్చుకోవడానికి వీలేర్పడుతుంది.పూర్తి స్థాయి దర్యాప్తుతోనే ప్రమాద కారణాల

నిర్ధారణ : నిపుణులు

ఏదైనా విమాన ప్రమాదం జరిగినప్పుడు కారణాలు పూర్తి స్థాయి దర్యాప్తు క్రమంలో కానీ వెలుగులోకి రావని వైమానిక విషయాల నిపుణులు తెలిపారు. ముందుగా ప్రాధమిక స్థాయిలో కొన్ని కారణాలను విశ్లేషించుకోవడం జరుగుతుంది. అయితే సమగ్ర దర్యాప్తు తరువాతనే ఖచ్చిత రీతిలో ప్రమాద లోగుట్టును నిర్ధారించుకునేందుకు వీలవుతుంది. కారణాలు ఏమై ఉంటాయనేది వెంటనే చెప్పడం కష్టం అని, గగనతలంలో లేదా విమానంలో తలెత్తే పరిణామాలు పూర్తి స్థాయి దర్యాప్తు తరువాతనే నిర్ధారితం అవుతాయని వివరించారు. బుధవారం ప్రమాదానికి గురై, భారీ సంఖ్యలో ప్రాణ నష్టానికి దారితీసిన విమానం ఉదంతంపై నిపుణులు శుక్రవారం స్పందించారు. ఇక ఇప్పటి డ్రీమ్‌లైనర్ విమానం చరిత్ర పరిశీలిస్తే కొన్ని వివాదాస్పద అంశాలు ఉండవచ్చు.అయితే దీని సాంకేతిక అంశాలను విశ్లేషించుకుంటే ఇది విమానరంగ పరిశ్రమకు బాగా ఉపయోగపడిందనే చెప్పాలి. ఈ డ్రీమ్‌లైనర్ ఇటువంటి ప్రమాదానికి గురి కావడం ఇదే తొలిసారి అని ఎయిరిండియా మాజీ కార్యనిర్వాహకులు జితేంద్ర భార్గవ తెలిపారు. ఇప్పటి విమాన ప్రమాదానికి కారణాలు ఏమిటనేవి వెనువెంటనే చెప్పడం సశాస్త్రీయం అన్పించుకోదు. పక్షి ఢీ ఘటన జరిగిందా? లేక ఇంధన జ్వలన కారణమా అనేవి ఏవి కూడా నిర్ధారిత అంశాలు కావని ఆయన వెల్లడించారు. భారీ ప్రమాదంపై పలు ఊహాగానాలు నష్టాన్ని కల్గిస్తాయి. దర్యాప్తు విశ్వసనీయతను దెబ్బతీస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఎయిర్‌లైన్ పరిశ్రమం వారు కానీ, మీడియా వారు కానీ ప్రమాదం కారణాలపై ఇప్పటికిప్పుడు ఎటువంటి అభిప్రాయాలకు రాకూడదు. పూర్తి స్థాయి దర్యాప్తు ముగిసే వరకూ వేచి ఉండటం మంచిదని సలహా ఇచ్చారు.బుధవారం డ్రీమ్‌లైనర్ విమానం ప్రమాదంతో ఇక ఈ శ్రేణి విమానాలన్నింటిని క్షుణ్ణంగా తనిఖీలు చేస్తారు. తరువాతనే వీటిని విమానయానానికి పంపిస్తారు. వెంటనే ఈ ఎయిరిండియా బోయింగ్ 787 రకం డ్రీమ్‌లైనర్ విమానాలన్నింటిని సాంకేతికపరంగా పరిశీలించాల్సి ఉంటుందని ఏవియేషన్ నిఘా సంస్థ డిజిసిఎ శుక్రవారం ఆదేశాలు వెలువరించింది. ఇప్పుడు ఎయిరిండియా వద్ద 26 ఇటువంటి బోయింగ్ విమానాలు ఉన్నాయి. టాటా గ్రూప్ ఆధీనంలోకి ఎయిరిండియా ఇటీవలే వచ్చింది. క్రమేపీ పుంజుకొంటోన్న దశలోఈ విమాన దుర్ఘటన జరిగింది. ఎయిరిండియాకు తాజాగా ఆదేశాలు వెలువరించారు. విమానాలకు అదనపు నిర్వాహణ చర్యలు చేపట్టాలని తెలిపారు. జెనక్స్ ఇంజిన్లతో ఉన్న బోయింగ్ 787 8, 7878 విమానాలు ఈ తనిఖీల పరిధిలోకి వస్తాయని వెల్లడైంది. ఈ తనిఖీలన్నింటిని డిజిసిఎ ప్రాంతాలయ కార్యాలయాల పరిధిలో అక్కడి అధికారుల పర్యవేక్షణలోనే నిర్వహిస్తారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు డిఎ పెంపు




రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు శుభవార్త చెప్పింది. ఉద్యోగులకు 3.64 శాతం డీఏ పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. పెంచిన డీఏ 2023 జనవరి 1 నుంచి వర్తిస్తుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మేరకు శుక్రవారం రాత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా ఉత్తర్వులు జారీ చేశారు. కాగా ఇటీవల రెండు డీఏలు ఇవ్వాలని రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా శుక్రవారం ఒక డీఏ ఇచ్చిన ప్రభుత్వం, మరో ఆరు నెలల తర్వాత మరో డీఏ అందించనుంది. కాగా ఉద్యోగులకు ప్రకటించిన ఒక డీఏ చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికిప్రతి నెలా సగటున సుమారు రూ.200 కోట్లు, ఏడాదికి దాదాపు రూ.2,400 కోట్ల అదనపు భారం ఖజానాపై పడనుందని ఆర్థికశాఖ వర్గాలు లెక్కలు వేశాయి. ఓ వైపు పెద్ద ఎత్తున అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు నిధుల కొరత రాకుండా చూస్తూనే మరోవైపు ఉద్యోగుల సంక్షేమానికి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. అందులో భాగంగా ఇప్పటినుంచి ప్రతినెలా రూ.700 కోట్లను రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ కోసం ఖర్చు చేయాలని నిర్ణయం తీసుకుంది. మొత్తం ఐదు డీఏలు పెండింగ్‌లో ఉండగా అందులో ఇకటి ఇవ్వడానికి సిద్ధమైంది. మరో నాలుగు డిఏలు పెండింగ్‌లో ఉండనున్నాయి.

## స్థానిక సమరంపై పది రోజుల్లో స్పష్టత

జెడ్పీటీసీ ఎన్నికలకు వెళ్ళే యోచనలో ప్రభుత్వం ఉందని మంత్రి సీతక్క అన్నారు.రాష్ట్రంలో ఐఏఎస్ అధికారుల బదిలీలు కూడా జరుగుతున్నాయని అన్నారు. వారం రోజుల్లో రైతు భరోసా నిధులు విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు వచ్చే నాటికి మండల నాయకులు కార్యకర్తలు గ్రామాల్లో ప్రభుత్వ పథకాల గురించి ప్రజల్లోకి తీసు కెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య, మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్, రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణ రెడ్డి, జిల్లా నాయకులు లావణ్య వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

కూ లీలకు, భూమిలేని వారికి కూడా ఇందిరమ్మ అభయ హస్తం కింద త్వరలోనే జమ చేస్తామని తెలిపారు. గత సీజన్‌లో రైతుల సంక్షే మం కోసం రూ.36 వేల కోట్ల నిధులను ఖర్చు చేశామన్నారు. రైతు లు రైతు భరోసా కంటే వరి పంట బోనస్‌నే అధికంగా కోరుకుంటున్నారని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ ఏడాది ఆరు రకాల సన్న రకాల వంగడాలను ఇతర దేశాల నుంచి కొనుగోలు చేశామని, త్వరలో వాటి వివరాలను వెల్లడిస్తామని అన్నారు. ఈ సీజన్‌లో రైతులకు ఎరువులు కొరత లేకుండా చూస్తామని మం త్రి అన్నారు. ఎరువుల షిప్ రాకపోవడం, రెండు కంపెనీలు మూతపడటం వల్ల ఎరువల విషయంలో కొంత కొరత ఉన్నప్పటికీ జూలై వరకు రాష్ట్రంలో ఎలాంటి సమస్య లేదన్నారు. ఆగస్టులో ఎరువు లు అవసరం ఉంటుందని, ఆ నెలలో ఎదురయ్యే కొరతను అధిగమించేందుకు సిఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి నడ్డాతో మాట్లాడామని, కేంద్రానికి లేఖ కూడా రాశామని తెలిపారు. పామాయిల్ పంటకు మినీమం గ్యారెంట్ ప్రైస్ (ఎంజిపి) పాలసీ అమలు చేసేందుకు కేంద్రంపై వత్తిడి తెచ్చేందుకు తెలంగాణ,

## 25లోగా 'రైతు భరోసా' జమ

ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రాలతో పాటు కేరళ, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలకు చెందిన ప్రజాప్రతినిధుల బృందంతో భారత ప్రధాని మోడీని కలుస్తామని తెలిపారు. పామాయిల్ దిగుమతి సుంకం తగ్గించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారా భారత ప్రధానికి లేఖ కూడా రాశామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక వచ్చిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం తదుపరి చర్యలకు ఉపక్రమిస్తుందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. ఆనాటి సాగునీటి ప్రాజెక్టులపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ సబ్ కమిటీలో తాను కూడా ఉన్నానని బిజెపి ఎంపి ఈటల రాజేందర్ తన పేరును ఉటంకించినందున దీనికి సంబంధించిన పూర్తి అధారాలను తాను ఘోష్ కమిషన్‌కు పంపించానని అన్నారు.

## ఇరాన్ గగనతలం మూసివేత..16

## ఎయిరిండియా విమానాల దారి మళ్లింపు

అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు విమాన సర్వీసులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఇజ్రాయెల్ దాడి కారణంగా ఇరాన్ తమ గగనతలాన్ని శుక్రవారం మూసివేసింది.ఈ పరిణామాలతో ముంబై నుంచి లండన్ వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం ఏఐ130ను అత్యవసరంగా దారి మళ్లించాల్సి వచ్చింది. లండన్ హీత్రూముంబై విమానం వియన్నాకు మళ్లించారు. ఎఐ102న్యూయార్క్ ఢిల్లీ విమానాన్ని షార్జాకు, ఏఐ116 న్యూయార్క్ ముంబై విమానం జెడ్డాకు మళ్లించారు. ఎఐ2018 లండన్ హీత్రూ ఢిల్లీ విమానం ముంబైకి,

ఏఐ 129 ముంబైలండన్‌హీత్రూ విమానం,ఏఐ 119ముంబైన్యూయార్క్ తిరిగి ముంబైకి రప్పించారు. ఏఐ 103ఢిల్లీ నుంచి వాషింగ్టన్‌కు వెళ్లవలసిన విమానాన్ని తిరిగి డిల్లీకి రప్పించారు.ఏఐ 106 న్యూయార్క్ ఢిల్లీ విమానాన్ని వియన్నాకు మళ్లించారు. అలాగే మొత్తం 16 విమానాలను ఎయిర్ ఇండియా దారి మళ్లించడమో, వెనక్కి పిలిపించడమో చేసినట్టు సమాచారం. ఇరాన్‌తోపాటు సమీప రీజియన్ల గగనతలం మూసివేయడంతో కొన్ని విమానాల రూట్లు సుదీర్ఘ దూర ప్రయాణం కానున్నాయని, కొన్ని రద్దు కావడం జరుగుతుందని ఇండిగో విమాన సంస్థ ఎక్స్‌లో వెల్లడించింది.

## అణు ఒప్పందం చేసుకోకపోతే పెను విధ్వంసం తప్పదు

చేసింది, చాలా విధ్వంసం జరిగింది. ఇక తొందరపడి వారు అణు ఒప్పందం కుదుర్చుకునేందుకు ముందుకు రావాలి లేని పక్షంలో ఈసారి దాడులు వారు ఊహించనంత తీవ్రాతితీవ్రంగా ఉంటాయని ట్రంప్ హెచ్చరించారు.ఇప్పటికీ వారికి అవకాశం ఉందని ఆయన అన్నారు.ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో ఇరాన్ సుప్రీం నాయకుడు ఆయతుల్లా అలీ ఖుమేనీ ఇజ్రాయెల్ కు కఠిన శిక్ష విధిస్తామని తీవ్ర హెచ్చరిక జారీ చేసిన తర్వాత ట్రంప్ ఈ విధమైన హెచ్చరిక చేశారు. ఇజ్రాయెల్ సైనిక విమానాలు, క్షిపణులతో ఇరాన్ అణుశక్తి కేంద్రాలు, యురేనియం శుద్ధి కేంద్రాలపై జరిపిన దాడిలో ఇరాన్ ఆర్మీచీఫ్ మొహమ్మద్ బాఘేరి, రెవల్యూషనరీ గార్డ్ కమాండర్ -ఇన్ చీఫ్ హుస్సేన్ సలామి తో పాటు ఆరుగురుఅణు శాస్త్రవేత్తలు చనిపోయారు.ఇజ్రాయెల్ దాదాపు 200 ఫైటర్ జెట్ లను వినియోగించడంతో పాటు, ఇరాన్ తన అణుశక్తి కార్యకలాపాలకు స్వస్తి చెప్పని పక్షంలో తమ దాడులు ముమ్ముందు కూడా కొనసాగుతాయని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు హెచ్చరించారు.

## ఇరాన్ గగనతలం మూసివేత..16

## ఎయిరిండియా విమానాల దారి మళ్లింపు

అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు విమాన సర్వీసులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఇజ్రాయెల్ దాడి కారణంగా ఇరాన్ తమ గగనతలాన్ని శుక్రవారం మూసివేసింది.ఈ పరిణామాలతో ముంబై నుంచి లండన్ వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం ఏఐ130ను అత్యవసరంగా దారి మళ్లించాల్సి వచ్చింది. లండన్ హీత్రూముంబై విమానం వియన్నాకు మళ్లించారు. ఎఐ102న్యూయార్క్ ఢిల్లీ విమానాన్ని షార్జాకు, ఏఐ116 న్యూయార్క్ ముంబై విమానం జెడ్డాకు మళ్లించారు. ఎఐ2018 లండన్ హీత్రూ ఢిల్లీ విమానం ముంబైకి,ఏఐ 129 ముంబైలండన్‌హీత్రూ విమానం,ఏఐ 119ముంబైన్యూయార్క్ తిరిగి ముంబైకి రప్పించారు. ఏఐ 103ఢిల్లీ నుంచి వాషింగ్టన్‌కు వెళ్లవలసిన విమానాన్ని తిరిగి డిల్లీకి రప్పించారు.ఏఐ 106 న్యూయార్క్ ఢిల్లీ విమానాన్ని వియన్నాకు మళ్లించారు. అలాగే మొత్తం 16 విమానాలను ఎయిర్ ఇండియా దారి మళ్లించడమో, వెనక్కి పిలిపించడమో చేసినట్టు సమాచారం. ఇరాన్‌తోపాటు సమీప రీజియన్ల గగనతలం మూసివేయడంతో కొన్ని విమానాల రూట్లు సుదీర్ఘ దూర ప్రయాణం కానున్నాయని, కొన్ని రద్దు కావడం జరుగుతుందని ఇండిగో విమాన సంస్థ ఎక్స్‌లో వెల్లడించింది.

సత్యమేవ జయతే

శనివారం14 జూన్ 2025

## భూభారతి సదస్సులను ప్రతి ఒక్కరు సద్వినియోగం తీసుకోవాలి డిప్యూటీ తాసిల్దార్ సురేష్:

సత్యమేవ జయతే మోమిన్ పెట్: నెలల తరబడి పెండింగ్ లో ఉన్న భూములు సత్వరమే భూభారతి సదస్సులో పరిష్కరించబడతాయని డిప్యూటీ తాసిల్దార్ సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం మండల పరిధిలోని ఎంకేపల్లి, సైదల్పూర్ గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు. మో టేషన్, ఆర్ఎస్ఎస్, మిస్సింగ్, విరాస త్, పెండింగ్లో ఉన్న భూములు సత్వరమే పరిష్కరించబడతాయని ఆయన అన్నారు. ఇలాంటి అవకాశం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ గోవర్ధన్ వెంకటేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఇన్చార్జి మంత్రిని గడ్డం వివేకును కలిసిన హత్నూర మండల నాయకులు





సత్యమేవ జయతే/హత్నూర: ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మైనింగ్ కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని హత్నూర మండల నాయకులు శుక్రవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కృషి చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి సేవల గుర్తించి ప్రభుత్వం మంత్రి పదవి ఇవ్వడంతో పాటు జిల్లా ఇన్చార్జిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మర్యాదపూర్వకంగా కలిసినట్లు మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు బోరుపట్ల మాజీ ఉపసర్పంచ్ కాసాల విట్టల్ పేర్కొన్నారు. హత్నూర మండల అభివృద్ధికి, స్థానికులకు ఉద్యోగ అవకాశాల కల్పనకు కృషిచేయిని చేయాలని విన్నవించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల యువజన నాయకులు బి రాజు, జి ఆనంద్,జి మాణిక్యం, జి అనిల్, తదితరులు ఉన్నారు.

## స్విమ్మింగ్ పూల్ లో వ్యక్తి మృతి...

### అనుమతులు లేకుండా స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి...



సత్యమేవ జయతే-గుమ్మడిదల అనుమతులు లేకుండా స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేయడంతో స్విమ్మింగ్ చేయడానికి వచ్చిన వారి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో సిమ్మింగ్ చేయడానికి వచ్చిన గులాం హుస్సేన్ (38) వ్యక్తి స్విమ్మింగ్ పూల్ లో మృతి చెందిన ఘటన శుక్రవారం గుమ్మడిదల మున్సిపల్ అన్నారం వార్డు పరిధిలో చోటుచేసుకుంది ఇట్టి విషయమై ఎస్సై భరత్ భూషణ్ తెలిపిన వివరాల ప్రకారం దుండిగల్ మున్సిపల్ పరిధిలోని చర్చి గాగిలాపూర్ నివాసి గులాం హుస్సేన్ 38 తన ఇద్దరు పిల్లలను తీసుకొని స్విమ్మింగ్ పూల్ కు వచ్చి తన పిల్లలకు స్విమ్మింగ్ నేర్పించడానికి తాను స్విమ్మింగ్ పూల్ లో లోపలికి దిగడంతో తనకు సిమ్మింగ్ రాకపోవడంతో తాను లోపలికి వెళ్లి స్విమ్మింగ్ చేయలేక అక్కడికక్కడే మృతి చెందిన విషయాన్ని సిమ్మింగ్ ఫుల్ యాజమాన్యం సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నప్పటికీ మృతి చెందినట్లు గుర్తించారు. యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి తోనే సిమ్మింగ్ పూల్ లో మృతుడు మృతి చెందినట్లు గుర్తించినట్లు తెలిపారు స్విమ్మింగ్ పూల్ యాజమాన్యంపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## బడిబాట పాట ఆవిష్కరించిన కలెక్టర్ ప్రమేలా సత్పతి




సత్యమేవ జయతే – కరీంనగర్ కరీంనగర్ : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విద్యావాహిని-బడిబాట పేరుతో రూపొందించిన పాటను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శుక్రవారం కలెక్టరేట్ లో ఆవిష్కరించారు. ఈ పాటను కాందూరి వెంకటేశ్వర్లు రచించగా కేబీ శర్మ సంగీతం సమకూర్చారు. ఈ కార్యక్రమంలో గంగాధర మండల విద్యాధికారి ఏనుగు ప్రభాకర్ రావు, తెలుగు ఉపాధ్యాయులు నంది శ్రీనివాస్ ఉన్నారు.

# మమ్మాయిపల్లి లో అమ్మ మాట అంగన్వాడి పాట

మెట్రో న్యూస్ బిజినపల్లి 13 జూన్ మండల పరిధిలోని మమ్మాయిపల్లి గ్రామంలో శుక్రవారం నాడు అంగన్వాడి కేంద్రాలలో బలోపేతం మేలక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వము కార్యచరణ రూపొందించింది 3 సంవత్సరాల నుండి 5 సంవత్సరాలు లోపు ఉన్న చిన్నారులందరినీ అంగన్వాడీ కేంద్రంలో చేరేలా అవగాహన కార్యక్రమం చేపట్టారు మమ్మాయిపల్లిలో అంగన్వాడి కేంద్రంలో ఉన్న విద్యార్థులు తల్లిదండ్రులను విధుల గుండా తిరుగుతూ ర్యాలీ నిర్వహించారు చిన్నారులను అంగన్వాడి కేంద్రంలో చేర్చే విధంగా తల్లిదండ్రులకు అవగాహనకల్పించారు అమ్మ మాట అంగన్వాడి బాట పేరుతో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అంగన్వాడి టీచర్ ఎం పుష్పలత పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు



# కొన్యాల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులచే అక్షరాభ్యాస







సత్యమేవ జయతే/హత్నూర సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని కొన్యాల గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా నూతన విద్యార్థులచే ఉపాధ్యాయులు ఘనంగా అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రమాదేవి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం కోసం ఉపాధ్యాయులు ముందుండి అక్షర జ్ఞానాన్ని అందించడానికి ముందున్నామన్నావు, బడి వయసు పిల్లలందరికీ ప్రభుత్వ పాఠశాలలో చదవాలని తల్లిదండ్రులు కోరారు, అదే విధంగా పదిమంది విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించామని తెలిపారు, కాగా విద్యార్థులకు యూనిఫార్మ్ ఉచిత పుస్తకాలు అందించామని వారు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, మేరీ, మంజుల, లక్ష్మి,సుమలత, రవీందర్,ప్రభాకర్, మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు,


# ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత బస్ పాసులు ఇవ్వాలి

**ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత బస్ పాసులు ఇవ్వాలి**

**పెంచిన బస్ పాస్ చార్జీలను వెంటనే తగ్గించాలి...**

**ఎస్ ఎఫ్ ఐ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు రాజు కుమార్ గౌడ్**

**ఉపాధ్యక్షుడు తేజ..**



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.

వికారాబాద్ జిల్లా కేంద్రంలో నీ బస్టాప్ లో నిరసన తెలియచేయడం జరిగింది అనంతరం ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు రాజుకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో బస్ పాస్ ఛార్జీలు 20 శాతం పెంచడం సరికాదు గతంలో 1150 రూపాయలు. ఉంటే ఇప్పుడు 1400 వందలకు పెంచింది రాష్ట్ర ప్రభుత్వం. జిల్లా లో మారు మూల ప్రాంతాలనుండి చదువుకోడానికి పేద విద్యార్థులు మండలాలకు అలాగే జిల్లా కేంద్రానికి వస్తుంటారు. ఇప్పటికే విద్యార్థులు బస్ పాస్ ఛార్జీలు కట్టలేక తల్లితండ్రుల పై ఒత్తిడి తెస్తుంది,బస్సు చార్జీలు తగించాల్సింది పోయి ప్రభుత్వం ఆర్టీసీ బస్ పాస్ చార్జీలను 20% పెంచడం సరికాదు అలాగే విద్యార్థుల పై ఒత్తిడి తీసుకురావడమే కాక విద్యార్థుల తల్లిదండ్రులు చెమట చిందించి పూట గడవక ఇబ్బంది పడుతూ విద్యార్థుల భవిష్యత్తు చదువు ఆ విద్య అందుకోవడానికి విద్యార్థులని విద్యార్థుల తల్లిదండ్రులు చెమటోడ్చి పనిచేస్తూ విద్యార్థులను చదువుల కోసం మండలాలలకి జిల్లా కేంద్రంలోనీ కళాశాలకు పంపడం జరుగుతుంది ఇట్లాంటి పరిస్థితులలో ఛార్జీల పెంపు నిర్ణయం సరికాదు . రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బస్ పాస్ చార్జీలను తగ్గించాలని, విద్యార్థులందరికీ ఉచిత బస్ పాసులు అందించాలని అదే విధంగా ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించి వాటిని సమయానికి అనుకూలంగా నడిపించాలని %ూఖీ×% వికారాబాద్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది లేని యడల పెద్ద ఎత్తున్న జిల్లాలో బస్సు నడవకుండా ఉద్యమాలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాం.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు తేజ జిల్లా నాయకులు రెహాన్ సిద్దు,అభిషేక్,ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు..

# ఫుల్ మద్ది గ్రామ పాఠశాల లో విద్యార్థులకు అక్షరభ్యాసం.

**బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించిన తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు**



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా వికారాబాద్ జిల్లా వికారాబాద్ మండలం ఫుల్ మద్ది గ్రామంలో శుక్రవారం నాడు బడిబాట కార్యక్రమం లో భాగంగా పులుమద్ది గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు,యువజన సంఘాల మరియు విద్యాభిమానులు, ఎన్జీవో లతో పులుమద్ది పాఠశాలలో గ్రామ సభ మరియు సామూహిక అక్షరాభ్యాసం,పాఠ్యపుస్తకాల పంపిణీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ప్రైవేట్ స్కూల్లో చేర్పించి ఆర్థిక నష్టాలు కొని తెచ్చుకోవద్దు అని స్థానిక ప్రాథమిక పాఠశాల లో నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని ప్రభుత్వం అనేక మౌలిక సదుపాయాలు కల్పించిందని ప్రభుత్వం కల్పించిన వసతులను తల్లిదండ్రులకు పంప్లేట్ రూపంలో అందించడం జరిగిందన్నారు. బడిబాట కార్యక్రమాన్ని ఉద్దేశించి వికారాబాద్ మండల విద్యాధికారి బాబు సింగ్ మాట్లాడుతూ గ్రామం లో ఉన్న పిల్లలను స్థానిక పాఠశాలలో చేర్పించాలని ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పించిందని గ్రామస్తులు సద్వినియోగం చేసుకొని పిల్లలను బాగా చదివించాలని కోరారు. ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు. గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీడీఓ వినయ్ కుమార్ పాల్గొని అన్ని రంగాల్లో ఉత్తమమైన గ్రామంగా ఉన్న పులుమద్ది విద్యారంగంలో కూడా ముందుండాలని అందుకు మన గ్రామంలో నీ పిల్లలను స్థానిక ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చేర్పించాలని ఆయన కోరారు. ఉపాధ్యాయులు నమ్మక%శీ%తో మంచి నాణ్యమైన విద్యను అందించాలని పాఠశాల పంప్లేట్ నీ పరిశీలించి అందరికీ అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం వీరకాంతం, గ్రామ మాజీసర్పంచ్ మాధవ రెడ్డి, హై స్కూల్ హెచ్ఎం, ఉపాధ్యాయులు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ,ఉపాధ్యాయులు ఉర్దూ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గ్రామ పంచాయతీ సెక్రటరీ ఎన్జీవోస్ సభ్యులు శ్రీనివాస్ వార్డు సభ్యులు ఏ ఏ పీ సి చైర్మన్ లక్ష్మీ, అంగన్వాడీ టీచర్లు కవిత ,రేణుక హెల్త్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే

శనివారం14 జూన్ 2025



అంగన్వాడీ కేంద్రం లో అక్షర అభ్యాసం. మునిపల్లి మండల్ పరిధి లోని పెద్ద చెల్మెడ లో అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడీ బడిబాట కార్యక్రమంలో అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా సూపర్వైజర్ నాగమణి మేడం ఎంఈఓ భగత్ సింగ్ సారు %ఓజూప్రం% హెడ్ మాస్టర్ నాగభూషణ్ సార్ ప్రైమరీ స్కూల్ %ఎవీ% అజయ్ సార్ కృష్ణా సారు తదితరులు పాల్గొన్నారు పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడి టీచర్స్ రేణుక శాంతమమ్మ లక్ష్మి హెల్పర్స్ సుశీలా అనిత పాల్గొనడం జరిగింది

## ఆదిలాబాద్ రేంజ్ ఏసీబీ డీఎస్పీగా బాధ్యతలు స్వీకరణ



సత్యమేవ జయతే – ఆదిలాబాద్ ఆదిలాబాద్ : ఆదిలాబాద్ రేంజ్ అవినీతి నిరోధక శాఖ డీఎస్పీగా జి మధు బాధ్యతలు స్వీకరించారు. సిసిసి నస్పూర్ లోని ఆదిలాబాద్ రేంజ్, మంచిర్యాల జిల్లా ఏసీబీ కార్యాలయంలో ఆయన శుక్రవారం బాధ్యతలు స్వీకరించగా, ఏసీబీ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

ఇది వరకు ఇక్కడ పని చేసిన విజయ్ కుమార్ కరీంనగర్ రేంజ్ ఏసీబీ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో సిద్దిపేట ఏసీపీగా పనిచేసిన జి మధు ఆదిలాబాద్ రేంజ్, మంచిర్యాల అవినీతి నిరోధక శాఖ ఆఫీసుకు బదిలీపై వచ్చారు.

బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ రేంజ్ పరిధిలో అవినీతిని రూపుమాపడానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ అధికారులు లంచాల కోసం డిమాండ్ చేస్తే నేరుగా ఏసీబీ ఆఫీస్ కి వచ్చి ఫిర్యాదు చేయవచ్చని, టోల్ ఫ్రీ నెంబర్ 1064 సంప్రదించవచ్చని ఆయన సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి...

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..... ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడానికి అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని స్పష్టం చేశారు.

పాఠశాలలు పునః ప్రారంభమైన నేపథ్యంలో తెలంగాణ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ) లో విద్యా శాఖ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి గారు సమీక్ష నిర్వహించారు. విద్యా ప్రమాణాలు పెంపు లక్ష్యంతో రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నట్టు వెల్లడించారు.

ప్రభుత్వ పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. బోధన ప్రమాణాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను అధికారులకు సూచించారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణ్యాల పెంపునకు వీలుగా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలని చెప్పారు.

హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్‌లో వారు తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యా శాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకొని హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న వివిధ విద్యా సంస్థలను హేతుబద్ధీకరించి ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు.

నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారని, డే స్కాలర్స్‌కూ ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు.

పిల్లలకు కుటుంబం, సమాజం ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు కుటుంబం, సమాజం పట్ల వారి బాధ్యతను తెలియజేసేలా కౌన్సెలింగ్ ఇప్పిస్తే వారు మానసికంగా దృఢంగా తయారవడంతో పాటు బాధ్యతాయుతమైన పౌరులుగా రాణిస్తారని అన్నారు. సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు గారితో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్లకు కౌన్సిలింగ్



సత్యమేవ జయతే – ఖమ్మం ఖమ్మం : గిరిజన గురుకుల బాలుర కళాశాలలో స్పాట్ అడ్మిషన్ల కొరకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు కారేపల్లి మండల పరిధిలోని గాంధీనగర్ కళాశాల ప్రిన్సిపాల్ గూగులోత్ హరికృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గల గిరిజన సంక్షేమ గురుకులాల్లో ఎంపీసీ, బైపిసి, సిఈసి, హెచ్ఈసిలతో పాటు ఒకేషనల్ గ్రూపుల్లో ఖాళీలను భర్తీ చేయుటకు ఈ నెల 16న భద్రాచలంలోని గిరిజన గురుకుల బాలికల కళాశాలలో కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

ఐటీడీఏ పీఓ రాహుల్ ఆదేశాలతో ఆర్సిఓ బి.అరుణకుమారి పర్యవేక్షణలో ఈ కౌన్సిలింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్పాట్ అడ్మిషన్ కొరకు కౌన్సిలింగ్ కు వచ్చే విద్యార్థిని, విద్యార్థులు టీసీ, ఎస్ఎస్సీ మెమో, స్టడీ కండక్ట్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్ కార్డు, 6 పాస్ ఫొటోలు వెంట తీసుకుని ఉదయం 9 గంటల కల్లా హాజరు కావాలని పేర్కొన్నారు.

## పెంచిన బస్ పాస్ ఛార్జీలు తగ్గించకపోతే తిరుగుబాటే.. టీఆర్ఎస్(డీ) జిల్లా అధ్యక్షుడు వాసంపల్లి ఆనందబాబు హెచ్చరిక



సత్యమేవ జయతే – కరీంనగర్ కరీంనగర్ : పేద, మధ్య తరగతి విద్యార్థులకు విద్యను దూరం చేయాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ బస్సు పాస్ ఛార్జీలు పెంచిందని, తగ్గించకపోతే తిరుగుబాటు తప్పదని తెలంగాణ రక్షణ సమితి (డెమోక్రటిక్) పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ వాసంపల్లి అనంద్ బాబు ఆరోపించారు. గోదావరిఖనిలో ఆయన శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల నుంచి అధిక శాతం విద్యార్థులు మండల, పట్టణ ప్రాంతాలలో గల కళాశాలలకు, పాఠశాలలకు రావడానికి ఆర్టీసీ బస్సులే ఏకైక మార్గంగా ఉన్నాయనీ, అలాంటి విద్యార్థుల బస్సు చార్జీలు నెలకు రూ.400ల నుంచి రూ.600లకు పెంచి ఆర్థిక భారం వేయాలన్న ఆలోచన రావడం సిగ్గుచేటన్నారు.

మూడు నెలల ప్యాకేజీని రూ.1800ల వరకు పెంచడం దారుణమన్నారు. విద్యార్థులకు స్కాలర్ షిప్ లు , ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకుండా చార్జీలను పెంచడం సరికాదన్నారు. మహాలక్ష్మి పథకం మహిళలకు వరం లాంటిదని గొప్పలు చెప్పుకునే ఈ ప్రభుత్వంకు భావి భారత పౌరులు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేడంటేనే ఈ కాంగ్రెస్ ప్రభుత్వంకు విద్యార్థులపై ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు. ఇప్పటికైనా విద్యార్థులకు ఉచిత బస్సు పాస్ లు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు పిడికిలి బిగించాల్సిన పరిస్థితి తెచ్చుకోవద్దని సూచించారు.

ఛార్జీల పెంపు వల్ల ప్రభుత్వంకు వచ్చే ఆదాయంను చూసుకుంటున్నారే తప్ప దాని వల్ల గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని విద్యార్థుల తల్లిదండ్రులపై ఎంత ఆర్థిక భారం పడుతుందో ఆలోచించకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికే గురుకులాలను ఎత్తివేస్తూ విద్యారంగంను నిర్వీర్యం చేస్తుందనీ, అది చాలదన్నట్టు ప్రభుత్వ విద్య పేదలకు అందకుండా చేస్తున్న రేవంత్ సర్కార్ ఇప్పుడు బస్ ఛార్జీలు పెంచి విద్యార్థులు బడులకు రాకుండా చేయడం దుర్మార్గమైన చర్య అని ఖండించారు. ఇక్కడ రక్షణ సమితి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.. రుద్రూరు ఎస్సై సాయన్న



సత్యమేవ జయతే – నిజామాబాద్ నిజామాబాద్ : మత్తు పదాల ద్వారా ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయని, నేడు యువత మత్తు పదార్థాలకు ఆకర్షితులవుతున్నారని రుద్రూర్ ఎస్సై సాయన్న అన్నారు. సిపి సాయి చైతన్య ఆదేశానుసారం రుద్రూర్, వర్ని మండల కేంద్రాల్లో బస్టాండ్ సమీపంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మాదకద్రవ్యాల నిర్మూలన పై అవగాహన సదస్సుతోపాటు ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

వర్ని చౌరస్తాలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సాయన్న మాట్లాడుతూ మాదకద్రవ్యాల వాడకం వల్ల ఎన్నో జీవితాలు నాశనం అవుతున్నాయని, సమాజంలో మాదకద్రవ్యాల వాడకం నిర్మూలించే విధంగా ప్రతీ ఒక్కరూ బాధ్యత వహించాలని సూచించారు. ప్రస్తుతం గ్రామాల్లో పట్టణ ప్రాంతాల్లో అన్నిచోట్ల యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారు.

గంజాయి, మత్తు పదార్థాల వాడకం పై సమాచారం ఉంటే 1908 నంబర్లకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలోరుద్రూర్ ఎస్సైసాయన్న, వర్ని ఎస్సై తో పాటు సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

## ఫామ్ హౌజ్ పై ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ టీం దాడులు

**- ఇద్దరు నిందితుల అరెస్టు..గ్రా.184 గంజాయి స్వాధీనం**

**- పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలింపు**



సత్యమేవ జయతే – నిజామాబాద్ నిజామాబాద్ : నిజామాబాద్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ టీం నిర్వహించిన దాడుల్లో గంజాయి స్వాధీనం చేసుకున్నట్లుగా నిజామాబాద్ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్, పి.స్వప్న శుక్రవారం వెల్లడించారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఆదేశాల మేరకు నిజామాబాద్ నగరంలోనీ బాబన్ సహ పహాడ్ ఏరియాలో గల జాకీర్ ఫార్మ్ హౌజ్ పై ఎన్ ఫోర్స్ మెంట్ బృందం దాడులు నిర్వహించి తనిఖీలు చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో షేక్ షకీల్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతడి వద్ద నుండి గ్రా.134 ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం సదరు నిందితుడు గంజాయిని దాగే మధుకర్ వద్ద నుండి కొనుగోలు చేసినట్లు సమాచారమిచ్చినట్లు తెలిపారు. దీంతో దాగే మధుకర్ ఇంటి వద్ద తనిఖీలు నిర్వహించగా అక్కడ దాగే దాతురం అనే మరో వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్దనుండి గ్రా.50 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ స్వప్న తెలిపారు. ఇద్దరు వద్దనుండి మొత్తం ఒక గ్రా.184 గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితులను నిజామాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు తెలిపారు. మరో నిందితుడైన దాగే మధుకర్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎన్ ఫోర్స్ మెంట్ సీఐ స్వప్న తో పాటు ఎస్సై రామ్ కుమార్, సిబ్బంది నారాయణరెడ్డి, అమీద్, శివ, ప్రీతం, అవినాష్, భోజన్న, విష్ణు, రాజన్న తదితరులు పాల్గొన్నట్లు వెల్లడించారు.

## గోదావరి జలాల నీళ్లు ఇవ్వాలని బయ్యారంలో వామపక్ష పార్టీల రాస్తారోకో



సత్యమేవ జయతే – వరంగల్ రూరల్ వరంగల్ రూరల్ : బయ్యారం చెరువు కాలువల శాశ్వత మర్మతు పనులు వెంటనే చేపట్టాలని, బయ్యారం చెరువుకు గోదావరి జలాల నీళ్లు ఇవ్వాలని కోరుతూ సీపీఐ (ఎంఎల్) నిడమోక్రసీ, సీపీఎం,సీపీఐ, సీపీఐ (ఎంఎల్ ) మాస్ లైన్ పార్టీల ఆధ్వర్యంలో బయ్యారం ప్రభుత్వ హాస్పిటల నుంచి బస్టాండ్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్లోని జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకతీయులు నిర్మించిన బయ్యారం పెద్ద చెరువు అభివృద్ధికి నోచుకోవడం లేదని విమర్శించారు. వర్షాకాలం సీజన్ ప్రారంభమైంది అయినా ఇంతవరకు చెరువు కాలువలు, తూములు రిపేరు చేయకుండా శిథిలావస్థలో ఉన్నాయి.

బయ్యారం చెరువు తూములు వదిలితే నీళ్లు ప్రతి సంవత్సరం నిరుపయోగంగా పోతున్నాయనీ, చెరువు తెగిన సందర్భంలో తెగిన కట్టను పోయడం తప్ప అభివృద్ధి చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఏజెన్సీ ప్రాంతం గుండా పారుతున్న గోదావరి నీళ్లు మన తలాపన ఉన్నాయని చెప్పుకోవడమే తప్ప ఆంధ్ర వలస వాదులు మరొకసారి జలదోపిడీకి పాల్పడుతున్నారని అన్నారు. మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ముగ్గురు మంత్రులు బయ్యారాన్ని ఎడారి ప్రాంతంగా చేసేటందుకు కుట్రచేస్తున్నారని వారు తీవ్రంగా విమర్శించారు. గోదావరి జలాలు బయ్యారం చెరువుకు అందించాలని వారు డిమాండ్ చేశారు.

లేని పక్షంలో భవిష్యత్తులో దశల వారీగా ఆందోళన చేయబడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్ ) మహబూబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మండ రాజన్న, సీపీఐ నాయకులు కలింగ రెడ్డి,సీపీఐ(ఎంఎల్) మండల కార్యదర్శి బిల్లకండి సూర్యనారాయణ, నాయకులు రామగిరి బిక్షం, నంబూరి మధు, తుడుం వీరభద్రం, నేతకాని రాకేష్, రామచంద్రుల మురళి, తోకల వెంకన్న, ఏపూరి వీరభద్రం, అంగిరేకుల నాగేశ్వరరావు, చంటి,జక్కుల యాకయ్య, పూజల లచ్చయ్య, మంగీలాల్, సంఘున్న, వీరబోయిన ఐలయ్య, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సర్వమత ప్రార్థనలు



సత్యమేవ జయతే – వరంగల్ రూరల్ వరంగల్ రూరల్ : తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ఇచ్చిన హామీలన్నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం %-% టఫ్ మహాదేవపూర్ మండల అధ్యక్షులు సట్ల సత్యనారాయణ, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆయూబోద్దీన్ సమన్వయంతో స్థానిక జామా మజీద్‌లో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇస్తామని మాట ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని కోరుతూ సర్వ మత ప్రార్థన కార్యక్రమాన్ని నిర్వహించామని రాష్ట్ర అధికార ప్రతినిధి ఆయూబోద్దీన్ అన్నారు.

ఉద్యమకారులను గురించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, రెండు గుంటల ఇంటి స్థలంతో పాటు, సమరయోధుల పింఛన్ కల్పించి ఉద్యమకారుల కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు.

ఉపాధి,ఉద్యోగ అవకాశాల్లోనూ ఉద్యమకారులకు కోటా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉద్యమ నాయకులు మండల ప్రధాన కార్యదర్శి ఎండీ అక్రమోద్దీన్, ఇర్షాద్, గయాస్, బషీర్ ఖాన్, రఫీ, వామన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల అమ్మకం పేరుతో మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

సత్యమేవ జయతే - వరంగల్
వరంగల్ : తక్కువ ధరకే షో రూం వాహనాలను అందిస్తామని నమ్మబలికి మోసం చేసిన వ్యక్తిని మట్టెవాడ పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం మట్టెవాడ సీఐ తుమ్మ గోపి తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తవాడలో నివాసముంటున్న చిట్ల సందీప్ (30) కంపెనీ ఆఫర్ పెట్టిందని, దళిత బంధును పోలిన ప్రభుత్వ స్కీం ద్వారా కొనుగోలు చేసిన వాహనాలను కేవలం 70వేల ధర పోరూం నుండి అమ్మకాలు జరుపుతున్నామని నమ్మబలికి పది మందిని మోసం చేశాడు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆలోచనతో నమ్మిన వారిని మోసం చేయడం ప్రారంభించాడు.

తాను ద్విచక్రవాహనం కొనుగోలు చేస్తున్నానని, తనకు సాక్షి సంతకం చేయడానికి ఆధార్ కార్డు, పాన్ కార్డులు కావాలని అడిగి తీసుకొని వారి పేరుతో ప్రైవేట్ బ్యాంకులు, సంస్థల నుండి తక్కువ డౌన్ పేమెంట్‌లో ద్విచక్ర వాహనాలను లోన్ ద్వారా కొనుగోలు చేసి, వాటిని బాధితులకు 70వేలకు ఒక వాహనం చొప్పున అమ్మకాలు జరిపాడు. స్కీం కాలపరిమితి తక్కువగా ఉండడం మూలంగా వాటిని ఇతరుల పేరుతో రిజిస్ట్రేషన్ చేశాడు. మూడు నెలల తరువాత రిజిస్ట్రేషన్ మీ పేరుతో చేయించుకోవచ్చువని నన్నుబలికి బాధితులను మోసం చేశాడు.

తీరా మూడు నెలల తరువాత లోన్ ఇచ్చిన సంస్థల ప్రతినిధులు లోన్ డబ్బులు కట్టాలని ఆధార్ కార్డు, పాన్ కార్డులు ఇచ్చిన వారికి నోటీసులు పంపడంతో అసలు విషయం బయటపడింది. బాధితులు స్థానిక మట్టెవాడ పోలీసులను ఆశ్రయించడంతో కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీన చేసున్నారు. కేసును ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనబరచిన మట్టెవాడ పోలీసులను సీపీ సన్ ప్రీత్ సింగ్ అభినందించారు.




# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం : కలెక్టర్ దివాకర టి.ఎస్.



సత్యమేవ జయతే - ములుగు ములుగు : ప్రతిరోజు ఉదయం యోగాసనాలు చేయడం వల్ల మెరుగైన సంపూర్ణమైన ఆరోగ్యాన్ని పొందవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్‌లో ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా నిర్వహిస్తున్న దశాబ్దపు ఉత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జిల్లా లోని వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్, ఇతర కార్యాలయ సిబ్బందికి జిల్లా ఆయుష్ శాఖ అధ్వర్యంలో యోగ శిక్షకుల చే శిక్షణ నిర్వహించారు. కలెక్టర్ జిల్లా అధికారులు, సిబ్బందితో కలిసి యోగ శిక్షకుల ఆధ్వర్యంలో యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిత్య జీవితంలో ప్రజలందరూ, అధికారులందరూ పనుల్లో బిజీగా ఉన్నప్పటికీ తమ ఆరోగ్యం కోసం కూడా తప్పకుండా కొంత సమయాన్ని కేటాయించి యోగా చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ప్రతిరోజు యోగ చేయడం వలన బీపీ, షుగర్ వ్యాధులను అదుపులో ఉంచుకోవచ్చని అన్నారు.

యోగ చేయడం వలన మానసిక ఒత్తిడి నుండి విముక్తి పొందవచ్చని తెలిపారు. అధికారులను ప్రతిరోజు యోగా చేసి పని ఒత్తిడిని తగ్గించుకుంటూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంనకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని, ఆరోగ్యానికి సంబంధించిన మెలుకువలు తెలుసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# అంగవైకల్యం కలిగిన వారిని గుర్తించి శస్త్ర చికిత్స చేయించాలి

**ఆకర్ ఆశ చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వికారాబాద్, పూడూరు మండలాలకు చెందిన వైద్య సిబ్బందికి అవగాహన సదస్సు**

**ఆగవై కళ్యం వారికీ శస్త్ర చికిత్స అందించడంలో ప్రత్యేక చొరవ చూపించాలి**

**శాస్త్ర చికిత్స చేయించడం అదృష్టంగా భావించాలి**

**అంగవైకల్యులకు గ్రామాల్లో ప్రత్యేక శిబిరాల ఏర్పాటు**

**ఆకర్ ఆశా చారిటేబుల్ ట్రస్ట్ ను అభినందించిన కలెక్టర్**

**సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా ప్రతినిధి....**

వికారాబాద్ జిల్లాలో వైకల్యం కలిగిన వారిని గుర్తించి శస్త్ర చికిత్సలు చేయించినట్లయితే గౌరవప్రదమైన జీవితాన్ని ఇచ్చిన వారమవుతామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవనంలో ఆకర్ ఆశ చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వికారాబాద్, పూడూర్ మండలాలకు చెందిన వైద్య అధికారులు, ఐసిడిఎస్ సిడిపివోలు, సూపర్వైజర్లు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లకు ముందస్తు వైకల్య పరీక్షలు నిర్వహించడంపై అవగాహన గావించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో పుట్టుకతోనే కాకుండా ఇతరత్రా కారణాలవల్ల వైకల్యం పొందిన వారిని గుర్తించి శస్త్ర చికిత్సలు చేయించడానికి ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. వైకల్యం కలిగిన వారిని గుర్తించి ఉచిత శస్త్ర చికిత్సలు చేయించడం మనం అందరము అదృష్టంగా భావించాలని కలెక్టర్ తెలిపారు.

శస్త్ర చికిత్సల సందర్భంలో ఉచిత భోజన, రవాణా సౌకర్యం కల్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

చికిత్సలు చేసేందుకు వీలుగా గ్రామాల్లో ప్రత్యేక శిభిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని వీటిని సద్వినియోగం చేసుకునే విధంగా వివిధ శాఖలకు సంబంధించిన సిబ్బంది సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కలెక్టర్ తెలిపారు. వైకల్యం ఉన్నవారికి శస్త్ర చికిత్సలతో పాటు ప్లాస్టిక్ సర్జరీ లు కూడా ఉచితంగా చేయడానికి ముందుకు వచ్చిన ఆకర్ ఆశ చారిటేబుల్ ట్రస్ట్ ను కలెక్టర్ అభినందించారు.

అవగాహన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరవణ, డిప్యూటీ డిఎంహెచ్ఓ ప్రవీణ్, వైద్యాధికారులు శాలిని, నిఖిల్, మహమ్మద్, సౌమ్య, కృప, దేవిక లు పాల్గొన్నారు.





# బాల్య దశ నుంచే విద్యను అభ్యసించాలి : కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



సత్యమేవ జయతే - వరంగల్ రూరల్ వరంగల్ రూరల్ : బడి ఈడు పిల్లలందరు బడిలో ఉండాలని, బాల్య దశ నుంచే వారు విద్యను అభ్యసించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని మారెడుపాక రాణికి చెందిన రెండవ అంగన్‌వాడీ కేంద్రంలో బెల్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పిల్లలకు అక్షరాభ్యాస నిర్వహించి, పలకలు పుస్తకాలు అందించారు. వారికి ఎగ్ బిర్యాని వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. అంగన్‌వాడీ పిల్లలతో పాటలు పాడించి వారిలోని సృజనాత్మకతను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన వసతులను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అనంతరం అంగన్వాడి కేంద్రం ముందు మొక్కలు నాటి అమ్మ మాట అంగన్వాడి బాట ర్యాలీ నిర్వహించారు.

ప్రైవేట్ పాఠశాలలో లేని విధంగా అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారం, ఆటపాటలతో నాణ్యమైన విద్యను అందిస్తారన్నారు. భవిత కేంద్రంను సందర్శించి పిల్లలతో మాట్లాడారు. వారికి కావాల్సిన వస్తువులు అందించాలని, వారికి ఉల్లాసాన్ని కలిగించే కార్యక్రమాలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని ఫ్లోరెన్స్, ఆర్డీవో డీఎస్ వెంకన్న, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంఈవో జి. కొమురయ్య, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ యం సంపత్, పిహెచ్ సి డాక్టర్ రుబీనా, ఆర్ఐ లు శ్రీకాంత్, సతీష్, ఎమ్మార్పీ గిరి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు తక్కువ మోతాదులో ఎరువులు వాడాలి : వ్యవసాయ శాస్త్రవేత్తలు



సత్యమేవ జయతే - మహబూబ్ నగర్ మహబూబ్ నగర్ : రైతులు పంటల సాగులో తక్కువ మోతాదులో రసాయనిక ఎరువులను వాడాలని శాస్త్రవేత్తలు నళిని,కళ్యాణి సూచించారు. బిజినపల్లి మండలం పాలెం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని ఎర్రకుంటతండా, ఊడుగుల కుంట తండాలలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా పంటలు పండించడంలో నీటిని తక్కువ వాడాలన్నారు. బిందుసేద్యం, స్ప్రింక్లర్లు వాడకం, నీటి యాజమాన్యం, పంట మార్పిడి గురించి వివరించారు. ఫర్టిలైజర్ దుకాణాలలో విత్తనాలు, ఎరువులు కొన్న తర్వాత రసీదులను భద్రపరచుకోవాలన్నారు. సేంద్రియ వ్యవసాయం, మొక్కల పెంపకం వంటి వాటిపై అవగాహన కల్పించారు. నేలకు అనుకూలమైన పంటలను వేసుకోవాలన్నారు. పంటలు వేసేటప్పుడు విత్తన శుద్ధి తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏవో నీతి, వంశీ నాయక్ రైతులు ఉన్నారు.

# భారత వాయుసేనలో తెలంగాణ గురుకుల బిడ్డ.. అభినందించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : కేసీఆర్ హయాంలో స్థాపించిన దేశంలోనే మూడో మహిళ సంక్షేమ ఆర్మీ ప్రిపరేటరీ డిగ్రీ కాలేజీ నుంచి మొట్టమొదటి సారిగా ఆలిండియా 17వ ర్యాంక్ సాధించి, భారత వాయుసేనలో ఆఫీసర్‌గా సెలెక్ట్ అయిన తెలంగాణ గురుకుల బిడ్డ వుల్దండి కావ్యకు బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

అయితే ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి.. బీబీ నగర్‌లోని ఈ కళాశాలను మూసివేయించారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు. వుల్దండి కావ్య తెలంగాణ ఆర్మ్‌డ్ ఫోర్స్ ప్రిపరేటరి డిగ్రీ కాలేజీ నుంచి ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌కు సెలెక్ట్ కావడం సంతోషంగా ఉందన్నారు. కానీ కేసీఆర్ ఆనవాళ్లు కనిపించొద్దనే ఉద్దేశంతో.. ఈ కాలేజీని రేవంత్ రెడ్డి మూసివేయించారు. దీంతో ఎంతో మంది పేద విద్యార్థినుల ఉజ్వల భవిష్యత్‌ను అడ్డుకున్నట్టైంది.

# ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేత

సత్యమేవ జయతే - అచ్చంపేట అచ్చంపేట : అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ నాయకులు శుక్రవారం ఆస్పత్రి ఆర్ఎంవో డాక్టర్ ప్రదీప్ రాజుకు వినతి పత్రం అందించారు. ఆ పార్టీ నియోజకవర్గ సమితి కార్యదర్శి పెర్మల గోపాల్, తాలూకా నాయకులు ఎస్ మల్లేష్ మాట్లాడుతూ 70 పడకల ఆసుపత్రిలో ఐదుగురు కాంట్రాక్ట్ వైద్యులు మాత్రమే పనిచేస్తున్నారని, కొత్తగా డాక్టర్లను నియమించాలని కోరారు. ఆసుపత్రిని 100 పడకల హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేయాలని కోరారు. శానిటేషన్‌లో పనిచేస్తున్న కార్మికులకు ఐదు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆరోపించారు. ఆసుపత్రిలో లిఫ్టు పనిచేయక పేషెంట్లు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. గర్భిణులకు 3, 9వ నెలలో స్కానింగ్ తీయాలని, ప్రతి మంగళవారంతో పాటు ప్రతి శుక్రవారం కూడా ఆపరేషన్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తాలూకా నాయకురాలు ఎన్ తిరుపతమ్మ, కే భాస్కర్, మాధవి, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



సత్యమేవ జయతే



## నూతన నేర, న్యాయ చట్టాలపై ప్రతి పోలీస్ అధికారి అవగాహన ఉండాలి

### జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా...... :డిజిపి కార్యాలయం వారి ఆదేశాల మేరకు, ఆన్లైన్/ఆఫ్లైన్ పద్ధతిలో రాష్ట్రంలోని పోలీసు శాఖ వారికి తెలంగాణ రాష్ట్ర పోలీసు అకాడమీ వారిచే "భారతీయ న్యాయ సంహితలో కొత్త చేర్పులపై సున్నితత్వం" అనే అంశంపై ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. శుక్రవారం నాడు జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రం లో వికారాబాద్ జిల్లా పోలీస్ అధికారుల కోసం ఆన్లైన్ లో ఏర్పాటు చేసిన ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కొత్తగా ప్రవేశపెట్టిన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, మరియు భారతీయ సాక్ష్య అధినియం చట్టాలపై ప్రతి పోలీస్ అధికారికి పూర్తి అవగాహన ఉండాలని చెప్పారు. ఈ నూతన చట్టాలు దేశంలో నేర న్యాయ వ్యవస్థలో సమూలమైన మార్పులను తీసుకువస్తాయని, కావున వీటిని సమర్థవంతంగా అమలు చేయడానికి అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు.

ముఖ్యంగా, ఈ కొత్త చట్టాల యొక్క ముఖ్య ఉద్దేశ్యం శిక్షించడం మాత్రమే కాదని, బాధితులకు సత్వర న్యాయం అందించడమేనని ఆయన స్పష్టం చేసారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, నేర విచారణ ప్రక్రియను వేగవంతం చేయడం మరియు పారదర్శకతను పెంచడం వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డిటిసి డిఎస్పి శ్రీనివాసులు, పరిగి డిఎస్పి శ్రీనివాస్, సిఐ లు, ఎస్ఐ లు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## గర్భిణులు సహజ కాన్పు అయ్యేలా చూడాలి : డీఎంహెచ్ఓ డాక్టర్ చంద్రశేఖర్



సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : ప్రభుత్వ ఆస్పత్రుల్లో గర్భిణులు సహజ కాన్పు అయ్యేలా చూడాలని, ఇందుకు వారికి అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని సూర్యాపేట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ ఆరోగ్య సిబ్బందికి సూచించారు. శుక్రవారం అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలకు నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుత సీజన్‌లో కీటక జనిత వ్యాధులు, కలుషిత నీరు, ఆహారం ద్వారా వచ్చే వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.
దోమల ద్వారా వ్యాప్తి చెందే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, బోద వ్యాధి, మెదడు వాపు గురించి, కలుషిత ఆహారం ద్వారా వచ్చే టైఫాయిడ్, కామెర్లు, నీళ్ల విరేచనాలు, బంక విరేచనాలు, కలరా గురించి అవగాహన కల్పించడం ద్వారా అరికట్టవచ్చునని తెలిపారు. గర్భిణీలకు క్రమ తప్పకుండా ప్రభుత్వ ఆస్పత్రుల్లో పరీక్షలు చేయించాలని, సహజ కాన్పులు అయ్యే విధంగా సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ భూక్య నగేశ్ నాయక్, సీహెచ్ఓ మాలోతు బిచ్చునాయక్, సూపర్ వైజర్ లలిత, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజేశ్వర్ రెడ్డి తొందరగా కోలుకోవాలి.. ఎమ్మెల్యేను హాస్పిటల్‌లో పరామర్శించిన మెతుకు ఆనంద్



సత్యమేవ జయతే – వికారాబాద్ వికారాబాద్ : జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని మాజీ ఎమ్మెల్యే, వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు డాక్టర్ మెతుకు ఆనంద్ ఆకాంక్షించారు. రెండు రోజుల క్రితం బాత్‌రూంలో జారిపడటంతో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎడమ కాలి తొడ ఎముక ఫ్రాక్చర్ అయింది. దీంతో కుటుంబ సభ్యులు ఆయనను సోమాజిగూడ యశోద దవాఖానకు తరలించారు. వైద్యులు ఆయనకు శస్త్రచికిత్స నిర్వహించారు. ఈ నేపథ్యంలో శాసనమండలిలో విపక్ష నేత మధుసూదనాచారి, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి తో కలిసి మెతుకు ఆనంద్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## ఆషాఢ మాస బోనాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలి: మర్రి రాజశేఖర్ రెడ్డి



సత్యమేవ జయతే – మల్కాజిగిరి మల్కాజ్‌గిరి : ఆషాఢ మాస బోనాలకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. హైదరాబాద్ బోయిన్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం నాడు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిశారు. ఆషాఢ మాస బోనాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో అన్ని పండుగలను అధికారికంగా నిర్వహించారని గుర్తుచేశారు. ఆషాఢ మాస బోనాలు, క్రిస్మస్ పండుగ, రంజాన్ పండగలకు ప్రభుత్వం నిధులు కేటాయించడంతోపాటు ముస్లింలకు ఇఫ్తార్ విందుతోపాటు తోఫాలను అందజేశారని, క్రిస్మస్ పండుగకు క్రైస్తవులకు భోజనాలు, గిఫ్ట్ లను అందజేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆషాఢ మాస బోనాలకు అన్ని దేవాలయాలకు ప్రత్యేక నిధులు కేటాయించి పండగను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి : జడ్పీ సీఈఓ శోభారాణి



సత్యమేవ జయతే – భువనగిరి భువనగిరి : ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి, నాణ్యమైన బోధనతో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని జడ్పీ సీఈఓ ఎన్.శోభారాణి అన్నారు. శుక్రవారం భువనగిరి మండలంలోని తాజ్‌పూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆర్ఎస్‌కే ఫౌండేషన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ర్యాకల శ్రీనివాస్ సొంత నిధులతో ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూంలను, స్మార్ట్ టీవీలను డీఈఓ కె.సత్యనారాయణతో కలిసి ఆమె ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఆమె కోరారు. ప్రైవేట్ పాఠశాలలకు చెల్లించే ఫీజులను తమ పిల్లల భవిష్యత్ కోసం పొదుపు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు.
తాజ్‌పూర్ గ్రామంలోని పాఠశాల అన్ని విధాలా అభివృద్ధి చెందిందని, పాఠశాలలో అధునాతన హంగులతో సకల సౌకర్యాలు ఉన్నట్లు తెలిపారు. పాఠశాల అభివృద్ధి, మౌలిక సౌకర్యాల కల్పనతో పాటు విద్యార్థులను అనునిత్యం ప్రోత్సహిస్తున్న దాత శ్రీనివాస్ కృషిని ఆమె ఈ సందర్భంగా కొనియాడారు. లక్షల రూపాయలు తన సొంత నిధులను ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల కోసం వినియోగించడం ఎంతో గొప్ప విషయమన్నారు. ప్రతి గ్రామంలో ర్యాకల శ్రీనివాస్ వంటి దాతలు ముందుండి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పాటుపడాలని కోరారు.
అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. డిజిటల్ క్లాస్ రూం, స్మార్ట్ టీవీల దాత ర్యాకల శ్రీనివాస్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సీహెచ్ శ్రీనివాస్‌రావు, ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ర్యాకల సంతోష్‌శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి వై.వెంకటేశ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఓరుగంటి రమ్య, పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, వివిధ పాఠశాలల ప్రదానోపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చుదిద్దుతా: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



సత్యమేవ జయతే – చెర్లపల్లి చెర్లపల్లి : ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ, వీఎన్‌రెడ్డినగర్, సాయికృష్ణ ఎన్‌క్లేవ్, శివసాయినగర్, న్యూవాసవీశివనగర్, వైష్ణవి ఎన్‌క్లేవ్, సోనియాగాంధీనగర్, డీసీ కాలనీ, చర్లపల్లి, బీఎన్‌రెడ్డినగర్ తదితర ప్రాంతాలలో చేపట్టిన అభివృద్ధి పనులను జీహెచ్‌ఎంసీ అధికారులు, వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలను కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరతగతిన పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. పార్టీలకు అతీతంగా ఉప్పల్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నామని, ముఖ్యంగా చర్లపల్లి డివిజన్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నామని, డివిజన్‌లో చేపట్టిన అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు అదేశాలు జారీ చేశారు. అనంతరం కుషాయిగూడలోని బస్తీ దవాఖానా, అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీలు చేసి సమస్యలను పరిశీలించి పిల్లలకు మంచి ఆహారం అందించాలని ఆయన సూచించారు. అదేవిధంగా బస్తీ దవాఖానాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి : ఎమ్మెల్యే సాంబశివరావు




సత్యమేవ జయతే – సిద్దిపేట సిద్దిపేట : కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా, రుణమాఫీ పూర్తిగా అమలు చేయడంలో అపసోపాలు పడుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే సాంబశివరావు అన్నారు. శ్రుకవారం సిద్దిపేట మాజీ ఎమ్మెల్యే ఎడ్ల గురువారెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని గురువారెడ్డి విగ్రహానికి సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ తో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తీర్చలేక కుంగిపోతుందన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మభ్యపెడుతుందన్నారు.
జర్నలిస్టుల కోసం ప్రభుత్వం ప్రత్యేక పాలసీని ప్రవేశపెట్టాలన్నారు. కేంద్రంలోని మోదీ సర్కార్ పాకిస్తాన్ ఉగ్రవాదులతోను చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉంది కానీ, నక్సలైట్లతో శాంతి చర్చలకు ముందుకు రావడం లేదని విమర్శించారు. ప్రజలను చైతన్యం చేయడంలో సీపీఐ తన కర్తవ్యాన్ని నిర్వహిస్తుందన్నారు. డిసెంబర్ 26న ఖమ్మంలో సీపీఐ శతాబ్ది ఉత్సవాలను ఐదు లక్షల మందితో నిర్వహిస్తామన్నారు. ఈ కార్ర్యకమంలో నాయకులు కిష్టాపురం లక్ష్మణ్, బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్‌యార్డు నుంచి పర్యావరణాన్ని రక్షించండి.. 129వ రోజుకు చేరిన రైతు జేఏసీ రిలే నిరాహారదీక్ష



సత్యమేవ జయతే – గుమ్మడిదల గుమ్మడిదల : డంపింగ్‌యార్డు నుంచి పచ్చని పర్యావరణాన్ని రక్షించాలని రైతు జేఏసీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్యారానగర్ గ్రామశివారులో ఏర్పాటు చేయబోయే డంపింగ్‌యార్డు వల్ల పర్యావరణంతో పాటు భూగర్భజలాలు, వ్యవసాయ పంట పొలాలు కలుషితమవుతాయని రైతు జేఏసీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. అడవుల్లో ఉండే వృక్షజాతి, వన్యప్రాణులకు సంకటంగా మారుతుందని తెలిపారు. ఈ విషయాలను రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లిన రైతు జేఏసీ నాయకులు.. డంపింగ్ యార్డు ఏర్పాటుకు ఇచ్చిన అనుమతులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.
గుమ్మడిదల మండలంలో డంపింగ్ యార్డు ఏర్పాటును నిరసిస్తూ రైతు జేఏసీ నాయకులు చేపట్టిన రిలే నిరాహారదీక్ష శుక్రవారానికి 129వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. శాంతియుతంగా దీక్షలు చేస్తున్నా రాష్ట్ర పాలకవర్గం స్పందించకపోవడం సరికాదని అన్నారు. వెంటనే స్పందించి డంపింగ్‌యార్డు(ఎంఎస్‌డబ్ల్యూ)ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థ : ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో స్థానికులను వేధిస్తున్న డ్రైనేజీ వ్యవస్థను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేపడుతున్నామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. ఇందుకు సంబంధించి కొత్త పైపులైన్ల వ్యవస్థ ఏర్పాటు పనులను వేగవంతం చేశామని ఆయన తెలిపారు. శుక్రవారం అంబర్‌పేట డివిజన్ ప్రేమ్ నగర్‌లో రూ.4 లక్షల అంచనా వ్యయంతో కొత్తగా ఏర్పాటు చేస్తున్న డ్రైనేజీ పైపులైన్ పనులను స్థానిక కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్‌తో కలసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో భవిష్యత్‌లో ఎలాంటి మురుగు సమస్య తలెత్తకుండా ప్రణాళికా బద్ధంగా పనులు చేపడుతున్నామని అన్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో మౌలిక వసతుల్లో భాగంగా మంచినీటి, డ్రైనేజీ పైపులైన్ల ప్రక్షాళన, రహదారుల అభివృద్ధి, పార్కుల సుందరీకరణ. కమ్యూనిటీ హాళ్ల అభివృద్ధి, ప్రభుత్వ పాఠశాలలో వసుతుల పనులు చేపట్టామని తెలిపారు.కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. డివిజన్‌లో మౌలిక వసుతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అనంతరం బస్తీల్లో పర్యటించిన ఎమ్మెల్యే స్థానికులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. దృష్టికి వచ్చిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశిచారు. ఈకార్యక్రమంలో జలమండలి డీజీఎం విష్ణువర్ధన్ రెడ్డి, ఏఈలు ప్రదీప్ కుమార్, మజీద్,వర్క్ ఇన్‌స్పెక్టర్ లు రమేష్, దుర్గ, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సిద్దార్థ ముదిరాజ్, పార్టీ నాయకులు, స్థానిక బస్తీ ప్రజలు పాల్గొన్నారు.

# భూ సమస్యలను రెవెన్యూ సదస్సులోనే పరిష్కరించాలి





## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా... వికారాబాద్ జిల్లాలో భూ సమస్యలను సాధ్యమైనంత వరకు రెవెన్యూ సదస్సులోనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు.శుక్రవారం వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని ఎన్నేపల్లిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆకస్మికంగా సందర్శించారు. అర్జీదారుల సమస్యలను స్వయంగా వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భూ సమస్యల పరిష్కార వేదికలుగా రెవెన్యూ సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల వివరాలను దరఖాస్తులు ఆన్లైన్ లో నమోదు చేస్తున్నారా? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివరాల నమోదులో ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో వివరాలు నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ నమోదు రిజిస్టర్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులను పొందుపర్చాలని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని సూచించారు. ఒకవేళ సమస్యను పరిష్కరించేందుకు నిబంధనలు అంగీకరించని పక్షంలో దరఖాస్తుదారుడికి ఆ విషయాన్ని స్పష్టంగా అర్థమయ్యే రీతిలో తెలియజేయాలని అన్నారు.

సదస్సులో అర్జీలు అందించేందుకు వచ్చే వారితో సున్నితంగా వ్యవహరించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమం లో రెవెన్యూ డివిజినల్ అధికారి వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్యానికి వన్ స్టాప్ వన్ సొల్యూషన్ సరైన మార్గం: కేటీఆర్



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : మానసిక ఆరోగ్యానికి వన్ స్టాప్ వన్ సొల్యూషన్ సరైన మార్గమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ మాదాపూర్‌లో అమృత సంకల్ప్ పేరుతో ఏర్పాటు చేసిన క్లినిక్‌ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మానసిక అనారోగ్యాన్ని కేవలం అనారోగ్య సమస్యగా మాత్రమే కాదని, వెల్‌నెస్ లెన్స్ ద్వారా కూడా చూడాలని అన్నారు. ఈ మార్పునకు నాయకత్వం వహించడానికి డాక్టర్ సురేంద్ర ముందుకు రావడం ప్రశంసనీయమని కొనియాడారు. దీర్ఘకాలిక భావోద్వేగ స్థితిస్థాపకతను పెంపొందించడంతో పాటు మానసిక అనారోగ్యానికి చికిత్స చేసే క్లినిక్ యొక్క సమగ్ర విధానాన్ని ఆయన ప్రశంసించారు. మీ క్లినిక్ పిల్లలు, పెద్దలు, వృద్ధులకు క్రమబద్ధమైన సంరక్షణను అందిస్తుందని పేర్కొన్నారు. దీంతో ఒత్తిడి, ఆందోళన, నిరాశ, సంబంధ సమస్యలు, ఓసీడీ, వ్యసనంతో పాటు మరింత తీవ్రమైన పరిస్థితులతో సహా విస్తృతశ్రేణి సమస్యలను పరిష్కరిస్తుందని అన్నారు. మానసిక ఆరోగ్యం శారీరక ఆరోగ్యంతో పాటు ముఖ్యమైనదని కేటీఆర్ అన్నారు.

' ఒక మంచి ఆలోచనతో డాక్టర్ సురేంద్ర, శిరీష, విజయలక్ష్మి కలిసి మాదాపూర్‌లో ఈ క్లినిక్‌ను ఏర్పాటు చేశారు. వారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ప్రస్తుతం ఉన్న జీవనశైలి వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా అత్యంత ముఖ్యమైనదిగా ప్రపంచవ్యాప్తంగా గుర్తించబడుతోంది. కేవలం శారీరక బాధలు మాత్రమే కాకుండా, మానసిక రుగ్మతలు, సమస్యల విషయంలో కూడా ప్రజలు అవసరమైన వైద్యుల సహాయాన్ని పొందాల్సిన అవసరం ఉంది. ఇలాంటి సందర్భంలో ఈ రోజు ప్రారంభించిన ఈ తరహా సౌకర్యాలు అందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. అనేక మానసిక సమస్యలను తల్లిదండ్రులకు, స్నేహితులకు చెప్పుకునే పరిస్థితి లేకపోవడం వల్ల%ౌ% మానసిక నిపుణులు, మానసిక వైద్యుల సహకారంతో స్వాంతన పొందే అవకాశం కలుగుతుంది. మానసిక సమస్యలకు చికిత్స తీసుకోవడం అనేది అవమానకరం కాదనే విషయాన్ని సమాజం అర్థం చేసుకోవాలి. దీనిపై ఉన్న నెగటివ్ అభిప్రాయం మారాల్సిన అవసరం ఉంది.' అని కేటీఆర్ అన్నారు. మానసిక సమస్యల కారణంగా చాలామంది ఆత్మహత్య లాంటి తీవ్రమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని.. ప్రాణం కోల్పోవడం కంటే మానసిక చికిత్స తీసుకోవడం ఎంతో సులభమనీ విషయం ప్రతి ఒక్కరూ గ్రహించాలని సూచించారు. దేశంలో అనేక మందిని బాధిస్తున్న షుగర్ వ్యాధికి ప్రధాన కారణం ఒత్తిడి అనే విషయం చాలామందికి తెలియదని%ౌ% ఈ తరహా మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు ఇలాంటి క్లినిక్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు.

అమృత సంకల్ప్ మానసిక శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వడం, సమాజానికి తిరిగి ఇవ్వడం నా మార్గం అని డాక్టర్ సురేంద్ర అన్నారు. అమృత సంకల్ప్‌ను ప్రత్యేకంగా నిలబెట్టేది 360 డిగ్రీల మోడల్ సంరక్షణని చెప్పారు. టెక్ ఎనేబుల్డ్ మెంటల్ హెల్త్ కంపెనీ అయినా అవికతో కలిసి క్లినిక్ వర్చువల్ రియాలిటీ ఆధార్ చికిత్స, టెలి థెరఫీ, యాప్ ఆధారిత ఫాలో అప్ లు, నిపుణులచే రూపొందించబడిన కస్టమైజ్డ్ థెరఫీ ప్లాన్లను అందిస్తుందని పేర్కొన్నారు. అమృత సంకల్ప్ అనేది కేవలం ఒక క్లినిక్ మాత్రమే కాదని, మానసిక ఆరోగ్యాన్ని ఎలా అర్థం చేసుకోవాలి, ఎలా పరిష్కరించాలి అనే దానిని పునర్నిర్మించడానికి ఇది ఒక ఉద్యమం అని తెలియజేశారు.

# ఆ పథకంతో నమ్మలేని రాబడి మీ సొంతం.. వారికి మాత్రమే ప్రత్యేకం



భారతదేశంలో జనాభాకు అనుగుణంగా ఉద్యోగుల సంఖ్య కూడా ఎక్కువగానే ఉంటుంది. ఈ నేపథ్యంలో దేశంలో పదవీ విరమణ చేసే వారి సంఖ్య ప్రతి నెలా కూడా వేలల్లో ఉంటుంది. అయితే పదవీ విరమణ సమయంలో పెద్ద మొత్తంలో సొమ్ము చేతికి వస్తుంది. ఇలాంటి వారు పెట్టుబడి పెట్టడానికి సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ మంచి పథకమని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం.%సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ (ఎస్‌సీఎస్ఎస్) భారతదేశంలో ప్రభుత్వ మద్దతుతో పనిచేస్తుంది. పదవీ విరమణ తర్వాత స్థిరమైన ఆదాయం అవసరమయ్యే సీనియర్ సిటిజన్లకు ఆర్థిక భద్రత కల్పించడానికి 2004లో దీనిని ప్రవేశపెట్టారు. 60 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వారందరికీ త్రైమాసికానికి ఒకసారి చెల్లించేలా 8.2 శాతం స్థిర వడ్డీ రేటుతో ఈ పథకాన్ని అందుబాటులో ఉంచారు. అలాగే ఈ పథకంలో గరిష్టంగా 5 సంవత్సరాల కాలంలో రూ. 30 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. దీనిని అదనంగా మూడు సంవత్సరాలు పొడిగించవచ్చు. ఈ స్కీమ్ సెక్షన్ 80సీ కింద పెట్టుబడికి పన్ను మినహాయింపు లభిస్తుంది. కానీ సంపాదించిన వడ్డీపై మాత్రం పన్ను చెల్లించాల్సి ఉంటుంది.

### అర్హత

పోస్టాఫీసు లేదా బ్యాంకులో ఎస్‌సీఎస్ఎస్ ఖాతా తెరవడానికి వ్యక్తి వయస్సు 60 ఏళ్లు పైబడి ఉండాలి. అలాగే 55 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నా కానీ 60 ఏళ్లలోపు పదవీ విరమణ చేసిన పౌరులు కూడా పెట్టుబడి పెట్టవచ్చు. అయితే పదవీ విరమణ ప్రయోజనాలు పొందిన ఒక నెలలోపు పెట్టుబడి పెట్టాలి. 50 ఏళు పైబడిన 60 ఏళ్లలోపు పదవీ విరమణ చేసిన రక్షణ ఉద్యోగులకు ఈ స్కీమ్ అందుబాటులో ఉంటుంది. పెట్టుబడి ప్రమాణాలు పదవీ విరమణ చేసిన పౌరుల మాదిరిగానే ఉంటాయి.

వ్యక్తిగతంగా లేదా జీవిత భాగస్వామితో కలిసి ఖాతాలను తెరవవచ్చు. ఉమ్మడి ఖాతాలో జమ చేసిన మొత్తం మొదటి ఖాతాదారుడి ఆదాయం కింద లెక్కిస్తారు.

ప్రవాస భారతీయులు లేదా హిందూ అవిభక్త కుటుంబాలు (హెచ్‌యూఎఫ్) ఖాతా తెరవడానికి అర్హులు కారు. పౌరులు తమ పాన్ కార్డ్, ఆధార్ కార్డుల ద్వారా ఎస్‌సీఎస్ఎస్ ఖాతాను తెరవచ్చు.

### కీలక అంశాలు

అర్హత ఉన్న వారందరూ ఎస్‌సీఎస్ఎస్‌లో కనీసం రూ. 1,000 నుండి గరిష్టంగా రూ. 30 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు.

ఎస్‌సీఎస్ఎస్ వడ్డీ రేటు ఏటా 8.2 శాతంగా నిర్ణయించబడుతుంది. రేటు త్రైమాసికానికి ఒకసారి అప్ డేట్ చేస్తారు. తుది రేటు ద్రవ్యోల్బణం, మార్కెట్ పరిస్థితులు, ఇతర అంశాల ద్వారా నిర్ణయిస్తారు.

ఈ పొదుపు పథకం ఐదు సంవత్సరాలు ఉంటుంది. మీరు ఈ కాలాన్ని మరో మూడు సంవత్సరాలు పొడిగించుకోవచ్చు. మెచ్యూర్ అయిన చెందిన ఒక సంవత్సరం లోపు మీరు బ్యాంకుకు అభ్యర్థనను సమర్పించాలి. మీరు ఒకసారి మాత్రమే కాలపరిమితిని పొడిగించడానికి ఎంచుకోవచ్చు.

ఖాతా తెరిచిన ఒక సంవత్సరం తర్వాత మీరు మీ ఎస్‌సీఎస్ఎస్ ఖాతా నుంచి ముందస్తుగా నిధులను ఉపసంహరించుకోవచ్చు.

మీరు ఎస్‌సీఎస్ఎస్ పథకంలో ఖాతా తెరిస్తే మీరు త్రైమాసిక చెల్లింపులను పొందవచ్చు. అలాగే బ్యాంకులు ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1, జనవరి 1 తేదీలలో వడ్డీ చెల్లింపులు చేస్తాయి.

ఈ స్కీమ్ ద్వారా పన్ను ప్రయోజనాలను పొందవచ్చు. ఎస్‌సీఎస్ఎస్‌లో పెట్టుబడులు ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సీ కింద సంవత్సరానికి రూ. 1.5 లక్షల వరకు తగ్గింపులకు అర్హత ఉంటుంది. అయితే ఆ వ్యక్తి పన్ను శ్లాబ్ ఆధారంగా వడ్డీపై పన్ను విధిస్తారు.

# జులై 1న బల్కంపేట అమ్మవారికి కళ్యాణం.. ఏర్పాట్లపై ఎమ్మెల్యే తలసాని సమీక్ష



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవానికి వచ్చే భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. జులై 1వ తేదీన అమ్మవారి కళ్యాణం, 2వ తేదీన రథోత్సవం సందర్భంగా శుక్రవారం ఆయన ఆలయం వద్ద వివిధ శాఖల అధికారులతో ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రశాంత వాతావరణంలో అంగరంగ వైభవంగా అమ్మవారి కళ్యాణం నిర్వహించే విధంగా అన్ని ఏర్పాట్లు చేస్తామని వెల్లడించారు. అమ్మవారి కళ్యాణాన్ని తిలకించేందుకు నగరం నుండే కాకుండా వివిధ ప్రాంతాల నుండి లక్షలాది మంది భక్తులు వస్తారని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రధానంగా ఆలయం ముందు నిర్వహించే అమ్మవారి కళ్యాణాన్ని భక్తులు అందరూ వీక్షించే విధంగా ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా క్యూ లైన్‌లలో తోపులాట జరగకుండా పటిష్టమైన బారికేడ్‌లను ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఆలయ పరిసరాలలో మ్యాన్ హోల్స్, డ్రైనేజీ లీకేజీలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

క్యూ లైన్‌లలో వచ్చే భక్తులకు తాగునీరు అందించేందుకు సరిపడా వాటర్ ప్యాకెట్‌లు, సిబ్బందిని నియమించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అంతేకాకుండా భక్తులకు ఉచితంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించే వారికి అవసరమైన వాటర్ వాటర్ ట్యాంకర్‌లను అందుబాటులో ఉంచాలని చెప్పారు. పారిశుధ్య నిర్వహణ కోసం మూడు షిఫ్ట్‌లలో అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. ఆలయ పరిసరాలలో స్ట్రీట్ లైట్‌లు అన్ని వెలిగేలా చర్యలు తీసుకోవాలని, కళ్యాణం సందర్భంగా అవసరమైన ప్రాంతాలలో తాత్కాలిక ప్రాతిపదికన లైట్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

శాంతిభద్రతల పర్యవేక్షణ కోసం సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు బందోబస్తు కోసం అదనపు పోలీసు సిబ్బందిని నియమించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. కళ్యాణం, రథోత్సవం దృష్టిలో ఉంచుకుని రెండు రోజుల పాటు ట్రాఫిక్ డైవర్షన్‌కు అవసరమైన చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీస్ అధికారులను ఆదేశించారు. వాలంటీర్‌లకు ఫోటో గుర్తింపు కార్డులను అందజేసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్, దేవాలయ అధికారులకు చెప్పారు. జోగినీలు, శివసత్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు ప్రత్యేక సమయాన్ని కేటాయించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. 2వ తేదీన నిర్వహించే అమ్మవారి రథోత్సవం సందర్భంగా ఎలాంటి ఆంక్షలు పెట్టొద్దని పోలీసు అధికారులను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశించారు. రథోత్సవం సందర్భంగా ఎలాంటి ఆటంకాలు కలగకుండా చెట్ల కొమ్మలను తొలగింపుకు చర్యలు తీసుకోవాలని హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు. ఆలయ పరిసరాలలో 4 హెల్త్ క్యాంప్‌లను ఏర్పాటు చేయడంతో పాటు అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ సాయిబాబా గౌడ్, కార్పొరేటర్ సరళ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకట్, ఆర్ అండ్ బి ఈఈ రవీంద్ర మోహన్, వాటర్ వర్క్స్ సీజీఎం ప్రభు, ఆలయ సూపరింటెండెంట్ హైమావతి, ఎలెక్ట్రికల్ ఏడీ కిషోర్, స్ట్రీట్ లైట్ డీఈ కిరణ్మయి, శానిటేషన్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సార్ నగర్ సీఐ శ్రీనాథ్ రెడ్డి, జోగిని శ్యామల, బీఆర్ఎస్ అధ్యక్షుడు హన్మంతరావు, అశోక్ యాదవ్, కూతురు నర్సింహ, ప్రవీణ్ రెడ్డి, గోపిలాల్ చౌహాన్, పీయూష్ గుప్తా, బలరాం, ఉత్తమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు.. తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్సీ కవిత



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : ఫార్ములా ఈ కేసులో ఈ నెల 16న ఉదయం 10˘ంటలకు విచారణకు హాజరు కావాలని ఏసీబీ అధికారులు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నోటీసులపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత స్పందించారు.

రాజకీయ కక్ష సాధింపులో భాగంగా మా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కాంగ్రెస్ సర్కార్ మళ్ళీ నోటీసులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను అని కవిత పేర్కొన్నారు. మీరు ఎన్ని కుట్రలు పన్నినా మీ వైఫల్యాలను ప్రజా క్షేత్రంలో ఎండగడుతూనే ఉంటాం అని కవిత స్పష్టం చేశారు. చివరగా జై తెలంగాణ జై కేసీఆర్ అని నినదించారు.

## నిజాం కళాశాల విద్యార్థుల హాస్టల్ మెస్ మూసివేత



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : ఉస్మానియా యూనివర్సిటీలోని నిజాం కళాశాల విద్యార్థుల హాస్టల్ మెస్‌ను అధికారులు రెండు రోజుల క్రితం మూసివేశారు. రెండు రోజుల నుంచి ఆహారం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని చివరికి శుక్రవారం ఆందోళనకు దిగారు. తార్నాకలోని ఇంటర్నేషనల్ హాస్టల్‌లో నిజాం కళాశాల విద్యార్థులకు వసతి సదుపాయం కల్పించి, అందులోనే వారికి మెస్‌ను కొనసాగిస్తున్నారు. ఇటీవల కాలంలో ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల కాకపోవడంతో అధికారులకు మెస్‌ను నడపడం భారంగా మారింది. మరోవైపు మెస్‌కు నిత్యావసర వస్తువులు సరఫరా చేసే వారు సైతం తమ బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండడంతో సరఫరా నిలిపివేశారు.

ఆందోళన చేపట్టిన విద్యార్థులు మాట్లాడుతూ మెస్ మూసివేతపై కళాశాల ప్రిన్సిపాల్‌ను సంప్రదించగా నిధుల కొరతతో మూసివేసామని చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. నిధుల కొరతతో విద్యార్థులు ఆకలితో అలమటించాలా అని ప్రశ్నించారు. కళాశాలకు నిధుల కొరత ఉన్న వర్సిటీ అధికారులు ఎందుకు స్పందించడం లేదని దుయ్యబట్టారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన నిజాం కళాశాల విద్యార్థులకు కాంగ్రెస్ పాలనలో భోజనం పెట్టలేని దుస్థితి నెలకొందని వాపోయారు. తక్షణమే తిరిగి పునఃప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులందరూ ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని హెచ్చరించారు. తక్షణమే ఈ సమస్యపై వర్సిటీ అధికారులతో పాటు రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు స్పందించాలని కోరారు. లేనిపక్షంలో వివిధ విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల తో కలిసి సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

